


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 228 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 26 డిసెంబర్ 2025 | వెల : 4/-




## చెప్పేది వినండి..

- మీ ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు
- ఎప్పుడూ ప్రసంగాలకు పరిమితం కాలేదు.. పార్టీ అప్పగించిన ప్రతి పని చేశానని వ్యాఖ్య
- కాంగ్రెస్ కార్యకర్తగా పోస్టర్లు అతికించా, చెత్తను ఊడ్చానన్న శివకుమార్
- ప్రతిఫలంగా ఏం ఆశిస్తున్నారని ప్రశ్నిస్తే, నేను మీ ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని అసహనం



## కిలిమంజారో పర్వతంపై విషాదం

- హెలికాప్టర్ కూలి ఐదుగురి మృతి
- కిలిమంజారో పర్వతంపై కూలిన రెస్క్యూ హెలికాప్టర్
- అనారోగ్యానికి గురైన పర్యాటకులను రక్షించేందుకు వెళ్తుండగా ఘటన

# తొలగనున్న భూ సమస్యలు

- 'భూ భారతి' అప్‌గ్రేడ్ వెర్షన్
- ఇక అన్ని భూ సేవలు ఒకేచోట
- పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్న భూ భారతి పోర్టల్
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయకుండా కొత్తగా రూపాంతరం చెందుతున్న వెబ్‌సైట్
- ఒకేచోట రిజిస్ట్రేషన్లు, సర్వే, రెవెన్యూ శాఖల సమాచారం
- భూ భారతి పోర్టల్‌లో అన్ని భూ విషయాలు




హైదరాబాద్

సాగు భూమికి సంబంధించి వ్యవసాయేతర అవసరాలకు అనుమతి పొందకుండా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వద్ద రిజిస్ట్రేషన్‌కు వెళ్తే ఇక విషయం ఇట్టే తెలిసిపోనుంది. మనకు ఏదైనా భూ సర్వే అవసరమైతే ఆ సమాచారం ఆన్‌లైన్‌లోనే ఇక పొందడానికి మార్గం సుగమం కానుంది. నక్షా, సర్వే పటాలు అందుబాటులోకి రానున్నాయి. ఇక స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ, భూమి కొలతల దస్త్రాల నిర్వహణ శాఖ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమాచారం సులువుగానే పొందవచ్చు. ఈ మూడు సేవలకు మూడు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయడానికి అడ్డుకట్ట పడనుంది. జనవరి నుంచి రెవెన్యూ శాఖ అందుబాటులోకి తీసుకురానున్న పూర్తిస్థాయి భూ భారతి పోర్టల్ ఇక బహుళ ప్రయోజనకారిగా మారబోతుంది. దీనికి సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే దాదాపు కొలిక్కి రాగా, కొన్నిరోజులు ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నట్లు సమాచారం. ఇప్పుడున్న భూ భారతి పోర్టల్‌లో కేవలం సాగుభూముల రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లకు మాత్రమే వెసులుబాటు ఉండగా, ఇప్పుడు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మాత్రం మరెన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ (కార్డ్) ద్వారా అందించే సేవలన్నీ ఈ పోర్టల్ నుంచే పొందవచ్చు. స్థిరాస్తులకు సంబంధించిన స్లాట్ నమోదు చేసుకోవడం, ఈసీలు - మిగతా3లో



## కేసీఆర్‌పై రేవంత్ భాష కరెక్ట్ కాదు

- కేసీఆర్‌పై మాట్లాడిన భాష సరికాదు
- సీఎం రేవంత్ తన భాషపై పునరాలోచన చేయాలి.
- జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో కేసీఆర్ చెప్పాలి
- కేసీఆర్ కుటుంబం తెలంగాణకు శని
- కాళేశ్వరం స్కామ్ నుంచి దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ కృష్ణా జలాల గురించి మాట్లాడుతున్నారన్న సంజయ్
- ముడుపుల కోసం తెలంగాణను తాకట్టు పెట్టారు
- రేవంత్ భాష ఆయన్నే నష్టపరుస్తుందని వ్యాఖ్య

హైదరాబాద్

తెలంగాణలో రాజకీయం మరోసారి వేడెక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యల చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై రేవంత్ మాట్లాడిని భాష సరికాదని వ్యాఖ్యలు చేశారు. దీంతో, బండి సంజయ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ తాజాగా మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. 'మనం మాట్లాడే భాష ఎదుటి వ్యక్తులను కించపరిచే - మిగతా3లో



## రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎవరి తోలు తీస్తారు?

- అనాథ విద్యార్థులకు సమయానికి భోజనం అందించలేక పోతున్నారు
- ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోంది
- విద్యార్థుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయకపోతే ఉద్యమాలు తప్పవు
- బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అనాథ విద్యార్థులకు సమయానికి భోజనం అందించలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్ధిపేటలో అనాథ విద్యార్థులను కలిసిన హరీశ్ రావు, వారి సమస్యలు తెలుసుకున్నారు. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన మెస్ బిల్లులు, కాస్మటిక్ - మిగతా3లో

## చారిత్రాత్మక విజయం

- మార్చి 31 నాటికి నక్సలిజం అంతం
- "నక్సల్ రహిత భారత్ దిశగా ఒక ముఖ్యమైన మైలురాయి"
- అటు ఇది మన దళాలకు చారిత్రాత్మక విజయం. రూ. 1.1 కోట్ల రివార్డు ఉన్న నాయకుడి నిర్మూలనతో ఈ ప్రాంతంలోని మావోయిస్టుల నడ్డి విరిచినట్టే
- ఈ ఆపరేషన్ భారత ప్రభుత్వాన్ని మార్చి 2026 నాటికి మావోయిస్టు రహిత దేశాన్ని చేయాలనే తన లక్ష్యానికి దగ్గరి చేస్తోంది








## సోషల్ మీడియాపై ఆర్మీ కొత్త రూల్స్

- ఇన్‌స్టా చూడొచ్చు.. కానీ షరతులు వర్తిస్తాయి!
- సైనికుల ఇన్‌స్టాగ్రామ్ వినియోగంపై భారత సైన్యం కొత్త నిబంధనలు
- కేవలం చూసేందుకు, సమాచార సేకరణకు మాత్రమే అనుమతి
- పోస్టులు, లైక్‌లు, కామెంట్లపై కొనసాగుతున్న నిషేధం

# డీ లిమిటేషన్‌కు బ్రేక్

- ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి
- వెల్లువెత్తిన అభ్యంతరాలతో నిర్ణయం?
- సమగ్ర పరిశీలనానంతరమే ఖరారు
- 20 పురపాలికలు, ఏడు నగర పాలక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ 300 వార్డులు పునర్విభజిస్తూ ప్రభుత్వం నిర్ణయం
- డీలిమిటేషన్ ఫైనల్ నోటిఫికేషన్ రేపో, మాపో విడుదల కాగలదనుకుంటున్న తరుణంలో తాజా పరిణామం చేసుకున్నట్లు తెలుస్తోంది



హైదరాబాద్

హైదరాబాద్ మహానగరపాలక సంస్థ(జీహెచ్ఎంసీ) వార్డుల పునర్విభజన (డీలిమిటేషన్)కు బ్రేక్ పడింది. డివిజన్ల పునర్విభజన సహేతుకంగా లేదనే ఆరోపణల నేపథ్యంలో డీలిమిటేషన్ ప్రక్రియను తాత్కాలికంగా పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. నగర శివార్లలోని 20 పురపాలికలు, ఏడు నగర పాలక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ 300 వార్డులు పునర్విభజిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి అనుగుణంగా ప్రజల నుంచి అభ్యంతరాలను కూడా స్వీకరించింది. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ ఫైనల్ నోటిఫికేషన్ రేపో, మాపో విడుదల కాగలదనుకుంటున్న తరుణంలో తాజా పరిణామం చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక నోటిఫికేషన్ ఈ నెల 9వ తేదీన జారీ కాగా, హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో 22వ తేదీ వరకు కూడా ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించారు. పునర్విభజనపై దాదాపు 6వేల అభ్యంతరాలు, ఫిర్యాదులు అందాయి. వాటిల్లో అర్హత కలిగిన, సమంజసమైనవిగా భావించిన అన్నింటినీ పరిష్కరించినట్లు అధికారులు పేర్కొన్నారు. అన్ని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని, ముమ్మర కసరత్తుతో రేయింబవళ్లు పనిచేసి తుది నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఇక తుది నోటిఫికేషన్ జారీ కావడమే ఆలస్యం అనుకుంటున్న తరుణంలో ప్రభుత్వంలోని ఉన్నతస్థాయి వారి ఆదేశాల మేరకు తుది నోటిఫికేషన్‌ను పెండింగ్‌లో పెట్టినట్లు విశ్వసనీయ - మిగతా3లో

## ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతికి ఆనాడే అంతం



- ఇప్పుడు కష్టపడేతత్వం, నైపుణ్యం ఉన్న పేద పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు
- ప్రస్తుతం పేద కుటుంబాల పిల్లలు కూడా ప్రతిభ, కష్టపడే తత్వంతో క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు
- ప్రధాని నరేంద్ర మోదీ

# సోషల్ మీడియాపై ఆర్మీ కొత్త రూల్స్





భారత సైన్యం తన సోషల్ మీడియా వినియోగంపై కీలకమైన మార్పులు చేసింది. ఇకపై సైనికులు, అధికారులు ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించడానికి, పర్యవేక్షించడానికి మాత్రమే ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేసింది. అయితే, దానిలో ఎలాంటి పోస్టులు పెట్టడం, లైక్‌లు కొట్టడం లేదా కామెంట్లు చేయడం వంటి కార్యకలాపాలపై నిషేధం యథావిధిగా కొనసాగుతుందని సైనిక వర్గాలు తెలిపాయి. ఈ కొత్త ఆదేశాలను ఆర్మీలోని అన్ని యూనిట్లకు, విభాగాలకు పంపించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవడానికి, సమాచారాన్ని సేకరించడానికి సైనికులకు ఇది వీలు కల్పిస్తుంది. అంతేకాకుండా తప్పుడు లేదా నకిలీ పోస్టులను గుర్తిస్తే, వాటిని సీనియర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కూడా కల్పించారు. ఇటీవలే ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ విషయంపై మాట్లాడుతూ, నేటి ఆధునిక ప్రపంచంలో సైనికులకు స్మార్ట్‌ఫోన్ ఒక అత్యవసరమని అన్నారు. "దూరంగా విధులు నిర్వర్తించే సైనికుడు తన పిల్లల ఫీజులు కట్టాలన్నా, కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకోవాలన్నా ఫోన్ తప్పనిసరి. అందుకే మేము వాటిని కాదనలేం" అని ఆయన వివరించారు. అదే సమయంలో సోషల్ మీడియా వినియోగంపై స్పందిస్తూ, "ప్రతిస్పందించడానికి, ప్రతిచర్యకు చాలా తేడా ఉంది. వెంటనే జవాబు ఇవ్వడం ప్రతిచర్య. ఆలోచించి, విశ్లేషించి సమాధానం ఇవ్వడం ప్రతిస్పందన. మా సైనికులు ప్రతిచర్యలో పాల్గొనవద్దు. అందుకే సోషల్ మీడియాను కేవలం చూడటానికి అనుమతిస్తున్నాం. రిటైర్ అయ్యాక రిప్లై ఇవ్వండి" అని జనరల్ ద్వివేది అన్నారు. గతంలో భద్రతా కారణాల దృష్ట్యా, ముఖ్యంగా విదేశీ ఏజెన్సీలు పన్నే 'హనీ ట్రాప్' ఉచ్చులను నివారించడానికి, సోషల్ మీడియాపై సైన్యం కఠిన ఆంక్షలు విధించింది. 2020లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో సహా 89 యాప్‌లను డిలీట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. తాజా మార్పులతో పూర్తి నిషేధం నుంచి నియంత్రిత వినియోగం వైపు సైన్యం అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతికి ఆనాడే అంతం



ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతి 2014 లోనే అంతమైందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఇప్పుడు కష్టపడేతత్వం, నైపుణ్యం ఉన్న పేద పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని అన్నారు. యువతలో క్రీడా సంస్కృతి, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఢిల్లీలో నిర్వహించిన 'సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా వేలాది ప్రతిభావంతులైన క్రీడాకారులను దేశం గుర్తిస్తున్నదని ప్రధాని చెప్పారు. 2014 కు ముందు క్రీడాకారుల ఎంపికలో అవినీతి, అక్రమాలు ఉండేవని, ఆ విధానానికి ముగింపు పలికి దశాబ్దమైందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మెరుగయ్యాయని తెలిపారు. ప్రస్తుతం పేద కుటుంబాల పిల్లలు కూడా ప్రతిభ, కష్టపడే తత్వంతో క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని చెప్పారు. 2014 కు ముందు క్రీడల కోసం దేశ బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయిస్తే.. ఆ తర్వాతి కాలంలో రూ.3 వేల కోట్ల కంటే ఎక్కువ కేటాయిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ప్రత్యేక పథకాల ద్వారా అర్హులైన అథ్లెట్లకు నెలకు రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు.

# భారత్, అమెరికా ఒక్కటి కావడం చైనాకు ఇష్టం లేదు



**న్యూయార్క్:** వాస్తవాధీన రేఖ(ఎల్‌ఏసీ) వద్ద ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడాన్ని అనుకూలంగా మార్చుకోవాలని, ఈ పరిణామాన్ని స్వలాభం కోసం వాడుకోవాలని చైనా భావిస్తున్నట్లు అమెరికాకు చెందిన 'డిపార్టుమెంట్ ఆఫ్ వార్' వెల్లడించింది. ఈ మేరకు అమెరికా కాంగ్రెస్‌కు వార్షిక నివేదిక సమర్పించింది. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను స్థిరీకరించుకోవాలన్నదే చైనా ప్రయత్నమని నివేదికలో ఉద్ఘాటించింది. భారత్‌అమెరికా మధ్య సంబంధాలు బలపడడం, రెండు సన్నిహితంగా కలిసి పనిచేయడం చైనాకు ఎంత మాత్రం ఇష్టం లేదని స్పష్టం చేసింది. ఎల్‌ఏసీ వద్ద సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని, స్నేహపూర్వక సంబంధాలు పునరుద్ధరించుకోవాలని భారత్, చైనాలు ఒప్పందానికి వచ్చిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా నేరుగా విమానాలు నడపడం, వీసాలు జారీ చేయడం వంటి అంశాలపై నిర్ణయానికి వచ్చాయి. మొత్తానికి భారత్, చైనా సంబంధాలు పూర్వ స్థితికి రావడానికి పరిస్థితులు చాలావరకు మెరుగయ్యాయి. భారత్‌తో వాణిజ్యానికి చైనా ప్రాధాన్యం ఇస్తోంది. భారత ప్రధాని మోదీ, చైనా అధినేత జిన్‌పింగ్ పలుమార్లు భేటీ అయ్యారు. 2020 జూన్‌లో గల్వాన్ లోయ ఘర్షణ తర్వాత భారత్, చైనా సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల సైన్యం మోహరించింది. ఇరుపక్షాల మధ్య చర్చల అనంతరం ఉద్రిక్తతలు తగ్గిపోవడం మొదలైంది. ఈ పరిణామాలను యూఎస్ డిపార్టుమెంట్ ఆఫ్ వార్ తన నివేదికలో విశ్లేషించింది. భారత్‌తో సంబంధాలకు చైనా అమితమైన ఉత్సాహం చూపిస్తోందని.. అదే సమయంలో చైనా చర్యలు, ఉద్దేశాలను భారత్ పూర్తిగా విశ్వసించడం లేదని స్పష్టంచేసింది. 2049 నాటికి ప్రపంచంలో అగ్రరాజ్యంగా ఎదగాలన్నదే చైనా జాతీయ వ్యూహమని వివరించింది. చైనా వ్యూహంలో తైవాన్‌తోపాటు భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్ కూడా ఉన్నాయని తెలియజేసింది.

## బంగ్లా రాజకీయాల్లో కీలక పరిణామం.. అవామీ లీగ్ పార్టీపై యూనస్ ప్రభుత్వం నిషేధం



బంగ్లాదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మరో నెల రోజుల్లో ఎన్నికలు జరగనున్న వేళ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాగ్రహానికి జడిసి దేశం విడిచి పారిపోయిన పదవీచ్యుత ప్రధాన మంత్రి షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం అవామీ లీగ్‌పార్టీ కోల్పోయింది. మాజీ ప్రధాని ఖలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత స్వదేశానికి తిరిగొచ్చిన వేళ ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. మాజీ ప్రధాని ఖలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ ఎట్టకేలకు స్వదేశంలో అడుగుపెట్టారు. దాదాపు 17 ఏండ్ల తర్వాత ఇవాళ ఢాకా చేరుకున్నారు. ఈ సందర్భంగా రెహమాన్, అతని కుటుంబ సభ్యులకు ఢాకా విమానాశ్రయంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మద్దతుదారులు ఘనంగా స్వాగతం పలికారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రధాని రేసులో తారిక్ ముందు వరుసలో ఉన్నారు.

# ప్రళయం పోస్ట్‌పోన్.. యుగాంతం ఇప్పట్లో లేనట్లే!



ప్రళయాన్ని మానవమాత్రులైనా అంచనా వేయగలరా?.. అదేం సినిమానా? పోస్ట్‌పోన్ కావడానికి అనుకుంటున్నారా?. లక్షల మందిని మోసం చేసిన ఓ వ్యక్తి మాటల గురించే ఇక్కడ చెప్పబోతున్నాం. డిసెంబర్ 25వ తేదీన పెద్ద ప్రళయం పుట్టుకొస్తుందని.. దాని ప్రభావంతో యుగాంతం తప్పదని ప్రచారం చేసిన ఆ వ్యక్తి ఇప్పుడేమో మాట మార్చేశారు మరి!.. ఘనాకు చెందిన మత గురువు ఎబో లెక్క తప్పింది. క్రిస్మస్ నాడే మహా జలప్రళయం మొదలుకాబోతోందని హెచ్చరికలు జారీ చేసిన ఇతగాడు.. ఇప్పుడు అబ్బే దేవుడు కొంతకాలం దానిని వాయిదా వేశాడంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. తనను తాను దైవ దూతగా ప్రకటించుకున్న నోహా.. ఈ ప్రళయం పేరు చెప్పుకునే లెక్కలేనంత విరాళాలు సేకరించడం ఈ ఎపిసోడ్‌లో కొసమెరుపు. 30 ఏళ్ల ఎబో.. ఈ ఏడాది ఆగస్టులో "జరిగేది.. జరగక మానదు" అంటూ ఓ వీడియో పోస్ట్ చేశాడు. ఈ క్రిస్మస్ తేదీన ప్రపంచమంతా జోరు వాన మొదలవుతుందని.. అది మూడేళ్లపాటు ఆగకుండా కురిసి ప్రపంచం మునిగిపోతుందని, అయితే ఆ జల ప్రళయంలో మూడేళ్లపాటు తట్టుకోగలిగే పడవలను నిర్మించే బాధ్యత దేవుడు తనకు(నోహానని చెబుతూ) అప్పగించాడని అనుచరుల్ని నమ్మ బలికాడు. ఆ అనుచరులు ఆ ప్రచారం విస్తృతంగా జరపడంతో.. ఎబోకి ఎబో జీసస్‌గా, ఎబో నోహాగా పేరు దక్కింది. ఈ మాటలు నమ్మిన లక్షల మంది తమ వద్ద ఉన్నవాటిని అమ్మేసి డబ్బులు ఇచ్చారు. తీరా.. ఆ తారీఖు వచ్చేసరికి.. ఆ యుగాంతం వాయిదా పడిందని చెబుతున్నాడు. దేవుడు మానవాళికి ఇంకొంత సమయం ఇచ్చాడని.. అలాగే మరింత మందిని రక్షించేలా ఆర్క్ ప్రాజెక్టు(భారీ పడవల నిర్మాణం) విస్తరించాలని ఆదేశించాడని చెబుతున్నాడు. అయితే ఎబో డూమ్స్‌డే హెచ్చరికలపై పలువురు మండిపడుతున్నారు. బైబిల్ ప్రకారం.. ప్రళయం ఏనాడో వచ్చిందని, మరొకటి వచ్చే ప్రసక్తే లేదని.. మత విశ్వాసాలను అడ్డుపెట్టుకుని జనాలను మోసం చేయడం సరికాదని ఎబోకు హితవు పలుకుతున్నారు. ఇంకోవైపు.. జనాల నుంచి సేకరించిన సొమ్ముతో ఎబో విలాసాలు అనుభవిస్తున్నాడంటూ పలువురు మండిపడుతున్నారు.

## చారిత్రాత్మక విజయం

**హైదరాబాద్:** నిషేధిత మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశాలోని కంధమాల్ జిల్లాలో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో ఒడిశా ఇన్‌ఛార్జ్ గణేష్ ఉయికే (69) సహా ఆరుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. గురువారం ఉదయం కంధమాల్-గంజాం జిల్లా సరిహద్దులోని దట్టమైన రాంపా అటవీ ప్రాంతంలో ఒడిశా పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్‌ఓజి), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) మరియు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్‌ఎఫ్)లతో కూడిన ఉమ్మడి భద్రతా దళంతో జరిగిన ఎన్‌కౌంటర్‌గణేష్ ఉయికేతో పాటు ఇద్దరు మహిళా మావోయిస్టులు సహా మొత్తం నలుగురి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మరోవైపు ఈ ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పందించారు. గణేష్ ఉయికే మృతిని ధృవీకరించిరిన అమిత్‌షా 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తాం అంటూ హోం మంత్రి ట్వీట్ చేశారు. "నక్సల్ రహిత భారత్ దిశగా ఒక ముఖ్యమైన మైలురాయి"గా హోంమంత్రి అభివర్ణించారు. అటు ఇది మన దళాలకు చారిత్రాత్మక విజయం. రూ. 1.1 కోట్ల రివార్డు ఉన్న నాయకుడి నిర్మూలనతో ఈ ప్రాంతంలోని మావోయిస్టుల నడ్డి విరిచినట్టేనని ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్న ఒక సీనియర్ అధికారి తెలిపారు. కాగా ఈ ఆపరేషన్ భారత ప్రభుత్వాన్ని మార్చి 2026 నాటికి మావోయిస్టు రహిత దేశాన్ని చేయాలనే తన లక్ష్యానికి దగ్గరి చేస్తోంది. ఈ ఏడాది మే నెలలో జనరల్ సెక్రటరీ బసవరాజ్,నవంబర్‌లో కమాండర్ హిడ్మాలను మట్టు బెట్టడంతో కేంద్ర కమిటీ కుప్పకూలింది. అటు అగ్ర మావోయిస్టు నాయకులతోపాటు లొంగిపోతున్నవారి సంఖ్య కూడా పెరుగుతోంది

**జిరామ్ ఘాటి మాస్టర్ మైండ్**

2013లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన జిరామ్ ఘాటి మారణకాండ వెనుక గణేష్ ఉయికే ప్రధాన సూత్రధారి. ఈ ఘటనలో అనేక మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరణించారు. అంతేకాదు అనేక హై ప్రొఫైల్ మావోయిస్టు దాడులలో ఆయనదే కీలక పాత్రం నమ్ముతారు. గతమూడేళ్లుగా గణేష్ ఒడిశాలోని కంధమాల్ ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తూ, గెరిల్లా కార్యకలాపాలను సమన్వయం చేస్తూ, మావోయిస్టు నెట్‌వర్క్‌లను బలోపేతం చేస్తున్నాడు.

## చెప్పేది వినండి..

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ జరుగుతున్న వేళ, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను ఎప్పుడూ ప్రసంగాలకు పరిమితం కాలేదని, పార్టీ కోసం, పార్టీ అప్పగించిన ప్రతి పనిని చేశానని అన్నారు. "వేదిక మీదకు వచ్చి ప్రసంగం చేసి నా పని అయిపోయిందని ఇంటికి వెళ్లలేదు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో చేశాను" అని ఆయన స్పష్టం చేశారు. తాను ఏ పదవిలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తగానే ఉండటానికి ఇష్టపడతానని డి.కె.శివకుమార్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఏ పదవిలో ఉన్నప్పటికీ మొదట పార్టీ కార్యకర్తనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తాను కార్యకర్తగా, పార్టీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ జెండా ఏర్పాటు చేశానని, పోస్టర్లు అతికించానని, చెత్తను ఊడ్చానని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఏం చెబితే అది చేశానని అన్నారు. మీరు పార్టీకి చేసిన పనికి ప్రతిఫలంగా ఏం ఆశిస్తున్నారని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, తాను చెప్పేది వినాలని, ప్రతి ప్రశ్నకు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. పార్టీలోని అంతర్గత విషయాలను రాష్ట్రస్థాయిలోనే పరిష్కరించుకోవాలని ఖర్గే చెప్పారని, అగ్ర నాయకులు తమకు అలాంటి మార్గనిర్దేశనం చేస్తూనే ఉంటారని అన్నారు. మరోసారి ఢిల్లీకి వెళ్లే ఆలోచన తనకు లేదని, పార్టీ అధిష్ఠానం నుంచి పిలుపు వస్తే మాత్రం వెళతానని ఆయన తెలిపారు. ఖర్గేతో ఎలాంటి రాజకీయ అంశాలు చర్చించలేదని శివకుమార్ స్పష్టం చేశారు. అలాంటి విషయాలు చర్చించాల్సిన అవసరం కూడా లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తాను పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు ముందుకు సాగుతామని ఆయన వెల్లడించారు.

## జలాంతర్గామి నుంచి..

## అణ్వాయుధ సామర్థ్యమున్న కే-4 క్షిపణి పరీక్ష



**న్యూఢిల్లీ:** భారత్ మరో కీలక క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. అణ్వాయుధ సామర్థ్యం ఉన్న కే-4 క్షిపణిని జలాంతర్గామి నుంచి ప్రయోగించింది. సుమారు 3,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే న్యూక్లియర్ మిస్సైల్‌ను న్యూక్లియర్ సబ్‌మెరైన్ నుంచి పరీక్షించారు. ఐఎన్‌ఎస్ అరిఘాట్ జలాంతర్గామి నుంచి కే-4 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించారు. విశాఖపట్నం తీరంలోని బంగాళాఖాతంలో అణుశక్తితో నడిచే జలాంతర్గామి ఐఎన్‌ఎస్ అరిఘాట్ నుంచి ఈ మిస్సైల్‌ను విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ శాఖ వర్గాలు మీడియాకు తెలిపాయి. అయితే అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. కాగా, గత ఏడాది ఐఎన్‌ఎస్ అరిఘాట్ జలాంతర్గామి నుంచి తొలిసారి కే-4 క్షిపణిని పరీక్షించారు. తాజాగా రెండోసారి ఈ మిస్సైల్ టెస్ట్ నిర్వహించారు. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) కే-4 క్షిపణిని అభివృద్ధి చేసింది. అణుశక్తితో నడిచే జలాంతర్గాముల్లో మోహరించేందుకు ఈ క్షిపణులను పరీక్షిస్తున్నారు.

## కిలిమంజారో పర్వతంపై విషాదం..



టాంజానియాలోని కిలిమంజారో పర్వతంపై ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అనారోగ్యంతో బాధపడుతున్న పర్యాటకులను రక్షించేందుకు వెళ్లిన హెలికాప్టర్ బరాఫు క్యాంప్ వద్ద కూలిపోయింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురూ మరణించినట్లు టాంజానియా సివిల్ ఏవియేషన్ అథారిటీ (%ఙజూూా%) ఇవాళ ఒక ప్రకటనలో వెల్లడించింది. మృతుల్లో ఇద్దరు చెక్ రిపబ్లిక్ దేశానికి చెందిన పర్యాటకులు, ఒక జింబాబ్వే పైలట్, ఒక టాంజానియా డాక్టర్, మరో స్థానిక పర్వత గైడ్ ఉన్నారని పోలీసులు గుర్తించారు. ఇద్దరు చెక్ రిపబ్లిక్ పర్యాటకులకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో వారిని అక్కడి నుంచి తరలించేందుకు ఈ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. టాంజానియాకు చెందిన ఒక సంస్థకు చెందిన ఎయిర్‌బస్ %ఎ%125 హెలికాప్టర్ ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు కిలిమంజారో ప్రాంతీయ పోలీస్ కమాండర్ సైమన్ మైగ్వా తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. ఆఫ్రికాలోనే అత్యంత ఎత్తైన పర్వతమైన కిలిమంజారో, ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను, పర్వతారోహకులను ఆకర్షిస్తుంది. ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు టాంజానియా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగానే కిలిమంజారో పర్వతంపై కేబుల్ కార్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది ఏప్రిల్‌లో అధికారులు ప్రకటించారు. పర్యాటకులు సులభంగా పర్వత ప్రాంతాలకు చేరుకునేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారు.

# తొలగనున్న భూ సమస్యలు

-మొదటిపేజీ తరువాయి

పొందడం, సర్టిఫైడ్ డాక్యుమెంట్లు పొందడం లాంటి సేవలు అందుబాటులోకి రానున్నాయి.

ఏదైనా సర్వే పటం కావాలంటే భూమి కొలతలు, భూ దస్త్రాల నిర్వహణ శాఖకు దరఖాస్తు చేసుకునే పని ఉండదు. ఇక నేరుగా భూ భారతి పోర్టల్‌ను ఆశ్రయించవచ్చు.

ప్రభుత్వ భూములకు (నిషేధిత జాబితాలోని 22ఏ) రిజిస్ట్రేషన్లు కాకుండా అరికట్టడానికి వీలు ఉంటుంది.

భూముల సర్వే, సరిహద్దు వివాదాలపై స్పష్టత కోరవచ్చును.

అటవీ, రెవెన్యూ, వక్ఫ్ , దేవాదాయ తదితర ప్రభుత్వ భూములతో సరిహద్దు సమస్యల వివరాలు కూడా ఈ పోర్టల్‌లో పొందవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో పాటు, కేంద్ర ప్రభుత్వ పథకాలకు కూడా ఇది ఉపయోగపడనుంది.

జనవరిలో భూ యజమానులకు జారీ చేయనున్న తాత్కాలిక భూధార్‌తో భూ సంబంధిత సమగ్రమైన సేవలు ఈ పోర్టల్ ద్వారా అందుబాటులోకి రానుంది.

బ్యాంకు రుణాలు, తాకట్టు, వ్యవసాయ సంబంధిత అవసరాలకు యాజమాన్య హక్కుల పరిశీలన కూడా ఈ పోర్టల్ ద్వారా జరగనుంది.

నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్(ఎన్ఐసీ) రూపొందిస్తున్న ఈ పోర్టల్ చివరి దశకు చేరుకుంది. ఇంకా కొన్ని రోజుల్లోనే వినియోగంలోకి రానుంది.

పూర్తిస్థాయి పోర్టల్‌తో ఇంతవరకు వేర్వేరుగా అమలు అవుతున్న భూములకు సంబంధించిన అన్ని సేవలు ఒకే వేదికపై లభ్యం కానున్నాయి.

**భూ భారతి పోర్టల్‌లో అన్ని భూ విషయాలు**

సాగుభూమికి సంబంధించిన సమాచారం, వ్యవసాయేతర భూమికి చెందిన సమాచారం, భూ సర్వే, మీ భూమి ఎవరి పేరు మీద ఉంది అనే విషయాలు తెలియాలంటే ఇకపై రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. అలాగే 'మీ సేవ'ల చుట్టూ కూడా ప్రదక్షణలు చేయాల్సిన పరిస్థితే రాదు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను తీసుకువచ్చింది. ఈ పోర్టల్‌లో ఇంటి వద్ద నుంచే మీ భూమికి సంబంధించిన విలువైన సమాచారాన్ని తెలుసుకోవచ్చు. మీ భూమికి సంబంధించి ఏ అధికారికి మీ చేతులు తడుపుకోవాల్సిన పనే ఉండదు.

**తొలగనున్న భూ సమస్యలు**

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి పోర్టల్‌ను భూ భారతి పోర్టల్‌గా తీసుకువచ్చారు. అయితే ఇక్కడ కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వెంచర్లు, ప్లాట్లుగా మారుతున్న భూములను వెంటనే సాగు భూముల జాబితా నుంచి తప్పించకపోవడంతో కొనుగోలు చేసిన యజమానులు నానా అవస్థలు పడుతున్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖల మధ్య సమన్వయం లోపం కూడా దీనికి ఒక కారణంగా చెప్పవచ్చు. అందుకే ఇప్పుడు ఆ సమస్యలను పరిష్కారం చేయడానికి భూ భారతి పోర్టల్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నారు.

# రేవంత్ స్కెచ్‌లో కేసీఆర్.. అసెంబ్లీకి వస్తారా

**హైదరాబాద్ :** కృష్ణా జలాల విషయంలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన ఆరోపణలపై క్విక్‌గా రియాక్ట్ అయ్యారు సీఎ రేవంత్ రెడ్డి. వెంటనే చిట్ చాట్ పేరుతో అన్ని అంశాలపై మాట్లాడిన సీఎం రేవంత్..ఏకంగా కొడంగల్ వేదికగా గులాబీ బాస్‌కు బిగ్ సవాల్ చేశారు. ఈ నెల 29 నుంచి అసెంబ్లీ స్టార్ట్ అవుతుంది. నీళ్లా..నిధులా..నియమకాలా, సంక్షేమ పథకాలా.. ఆప్షన్ మీదే..ఏ అంశామైనా చర్చించేందుకు రెడీ అంటూ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ముఖాముఖి తేల్చుకుందాం రమ్మంటూ సవాల్ చేస్తున్నారు. అయితే అన్ని అంశాల కంటే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రేవంత్ ప్రధాన అస్త్రంగా వాడుకునే అవకాశం ఉందట. అసెంబ్లీ వేదికగా ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని చర్చకు పెట్టి..బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా కార్నర్ చేయాలనేది రేవంత్ వ్యూహమంటున్నారు. సేమ్‌టైమ్ కేసీఆర్ సభకు వస్తే..కృష్ణా జలాల ఎపిసోడ్‌కు కూడా అక్కడే ఫుల్ స్టాప్ పెట్టాలనేది రేవంత్ స్కెచ్‌అట. సభలు పెట్టి కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లే కంటే ముందే అసెంబ్లీకి రావాలంటూ సవాల్ చేస్తూ రేవంత్ కొత్త ఎత్తుగడ వేశారన్న చర్చ జరుగుతోంది. ంశ్రీబనీ ఖీవజీట: నేనూ హీరోయిన్‌నే.. మీది చేతగానితనం.. నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే..: శివాజీపై అనసూయ మళ్లీ ఫైర్. కృష్ణాజలాల అంశంతో పొలిటికల్‌గా యాక్టివ్ కావాలని కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు. అందుకే నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లో సభలకు రెడీ అవుతున్నారు. ఈ మీటింగ్‌లకు తాను స్వయంగా హాజరవుతానని..ఇక నుంచి ఐయామ్ ఆన్ ది ఫీల్ అంటూ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనం వల్లే తెలంగాణకు న్యాయంగా రావాల్సిన నీటి వాటా దక్కడం లేదన్న వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నారు. అయితే ఇంతలోపే అసెంబ్లీ సమావేశాలు పెట్టి..కేసీఆర్ సభకు రమ్మని సవాల్ చేస్తున్నారు



రేవంత్. కేసీఆర్ అసెంబ్లీకి వెళ్తారా? లేదా? అసలు తెలంగాణకు నీటి వివాదాలు రావడానికి కేసీఆరే కారణమంటున్న రేవంత్..పార్టీ ఆఫీసుల్లో కూర్చొని మాట్లాడటం కాదు..దమ్ముంటే అసెంబ్లీకి రావాలంటూ ఛాలెంజ్ విసురుతున్నారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వెళ్తారా లేదా అన్నది డౌటే. ఎందుకంటే ఆయన ప్రతిపక్షంలోకి వచ్చినప్పటి నుంచి ఏ చర్చలో పాల్గొన్న సందర్భాలు లేవు. తెలంగాణ భవన్‌లో లేకపోతే ఫాంహౌస్‌లో నేతలను ఉద్దేశించి మాట్లాడటమో..ప్రెస్‌మీట్ పెట్టడమో తప్ప..అసెంబ్లీ వేదికగా అపోజిషన్ లీడర్‌గా ఏ అంశాన్ని ప్రస్తావించలేదు కేసీఆర్. ఇదే అస్త్రంగా మల్చుకుని కేసీఆర్‌ను సభకు రప్పించేందుకు మరోసారి గేమ్ స్టార్ట్ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ముఖ్యమంత్రి ముందు నుంచి పదే పదే ప్రస్తావిస్తున్న అంశం ఒకే ఒక్కటి. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని. ఎన్ని సార్లు సవాల్ చేసినా..రేవంత్ మాటలను కేసీఆర్ పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించలేదు. కేటీఆర్, హరీశ్‌తోనే కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల ప్రశ్నలకు సమాధానం చెప్పించారు కేసీఆర్. అయితే రేవంత్ మొత్తం కేసీఆర్ లేవనెత్తిన కృష్ణా జలాల అంశంలో ఆయన చేతనే చేత సమాధానం చెప్పించాలనే ఎత్తుగడ వేస్తున్నట్లు టాక్. అసెంబ్లీ వేదికగా రేవంత్ వర్సెస్ కేసీఆర్ అన్నట్లుగా చర్చ జరగాలనేది సీఎం స్కెచ్ అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే టాపిక్ ఏదైనా చర్చకు రెడీ అంటూ రేవంత్ సవాల్ విసురుతున్నారని అంటున్నారు. అల్టిమేట్‌గా కేసీఆర్‌ను సభకు రప్పించాలన్నది రేవంత్ మైండ్ గేమ్ అన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ రేవంత్ సవాల్‌ను స్వీకరించి కేసీఆర్ సభకు వస్తే..ముందు ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని చర్చకు పెట్టే ప్లాన్ చేస్తున్నారట. కృష్ణావాటర్ విషయంలో కేసీఆర్ కేంద్రం దగ్గర ఒప్పుకున్న అంశాలను ఎక్స్‌పోజ్ చేస్తూ..తెలంగాణకు నీటి వాటాలు దక్కకుండా చేశారని వివరించాలని అనుకుంటున్నారట. మరి రేవంత్ సవాల్‌ను స్వీకరించి కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా లేక ఎప్పటిలాగే లైట్ తీసుకుంటారా అనేది వేచి చూడాలి.

# పొలిటికల్ థ్రిల్లర్‌గా దానం నాగేందర్ సీరియల్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం ఇప్పుడు క్లైమాక్స్ దశకు చేరుకుంది. ముఖ్యంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారం ఒక పొలిటికల్ థ్రిల్లర్‌ను తలపిస్తోంది. సాంకేతిక అంశాల సాకుతో కొందరు ఎమ్మెల్యేలు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నా, దానం నాగేందర్ విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఆయన తీసుకున్న నిర్ణయం, ఇప్పుడు ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీవల ఐదుగురు ఎమ్మెల్యేల విషయంలో ఇచ్చిన రూలింగ్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వారు పార్టీ మారలేదని స్పీకర్ తేల్చిచెప్పినప్పటికీ, మిగిలిన ఐదుగురు ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటన్నది ఉత్కంఠ రేపుతోంది. ఇందులో అందరి దృష్టి దానం నాగేందర్‌పైనే ఉంది. ఎందుకంటే ఆయన కేవలం పార్టీ కండువా కప్పుకోవడమే కాదు, ఏకంగా కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఇది రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత వేటుకు తిరుగులేని సాక్ష్యం.బిఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేశారు. ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా ఉండి, మరో పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేయడం అనేది ఫిరాయింపుల నిరోధక చట్టం కింద నేరుగా అనర్హతకు దారితీస్తుంది. స్పీకర్ నుంచి నోటీసులు అందినప్పటికీ దానం ఇప్పటివరకు వివరణ ఇవ్వకపోవడం గమనార్హం.అయితే, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచాయి. "నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను.. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్-ఎంఐఎం కలిసి 300 డివిజన్లలో గెలుస్తాయి" అని ఆయన ప్రకటించడం ద్వారా తన రాజకీయ గమ్యంపై స్పష్టత ఇచ్చేశారు. అంటే స్పీకర్ తనపై నిర్ణయం తీసుకునే వరకు వేచి చూడకుండా, తానే ఒక అడుగు ముందుకేయాలని దానం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.దానం నాగేందర్ ఇప్పుడు



రాజీనామా అస్త్రాన్ని ప్రయోగించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ అనర్హత వేటు వేస్తే, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అలా కాకుండా, ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే.. ప్రజల్లోకి నైతికతతో వెళ్ళినట్లు ఉంటుంది. ఉప ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేసేందుకు అర్హత లభిస్తుంది. కోర్టు కేసులు, అనర్హత వేటు ముప్పు నుంచి శాశ్వతంగా బయటపడవచ్చు.దానం నాగేందర్ కేవలం ఖైరతాబాద్‌కే పరిమితం కాకుండా, గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా తన పట్టు నిలుపుకోవాలని చూస్తున్నారు. 300 డివిజన్లలో ప్రచారం చేస్తానని ప్రకటించడం ద్వారా, తాను కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదగాలని కోరుకుంటున్నట్లు అర్థమవుతోంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం ద్వారా తన ప్రాధాన్యతను నిరూపించుకోవాలని ఆయన ప్లాన్. ఒకవేళ దానం నాగేందర్ రాజీనామా చేసి ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తే, అది తెలంగాణ రాజకీయాల్లో ఒక టర్నింగ్ పాయింట్ అవుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించుకోవడానికి ఇది ఒక పరీక్ష.దానం నాగేందర్ వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక ఎమ్మెల్యే అనర్హతకు సంబంధించిన అంశం కాదు. ఇది తెలంగాణలో రాబోయే రాజకీయ సమీకరణాలకు దిక్సూచి. స్పీకర్ నిర్ణయం కంటే ముందే ఆయన రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగితే, అది రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనమే అవుతుంది. దానం తీసుకునే ఈ బోల్డ్ స్టెప్ సక్సెస్ అయితే, మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కూడా అది ఒక మార్గదర్శకంగా మారే అవకాశం ఉంది.

## కేసీఆర్‌పై రేవంత్ భాష కరెక్ట్ కాదు

-మొదటిపేజీ తరువాయి

విధంగా ఉండకూడదు. రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై మాట్లాడిన భాష సరికాదు. సీఎం రేవంత్ తన భాషపై పునరాలోచన చేయాలి. రేవంత్ భాషతో ఆయనకే నష్టం జరుగుతుంది. ప్రతీ వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని హిందూ ధర్మం కోరుకుంటుంది అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో కృష్ణా జలాలపై స్పందిస్తూ..'కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నది కేసీఆర్. ఆ విషయాన్ని బయట పెట్టింది నేను. ముడుపుల కోసం కేసీఆర్ 575 టీఎంసీలు కావాలని అడగలేదు. కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు కేసీఆర్‌కు లేదు. కాళేశ్వరం దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాలు అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారు. తెలంగాణకు కేసీఆర్ ద్రోహి. ఇందుకే కేసీఆర్‌ను ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం. గ్రామ పంచాయతీలకు 5 లక్షల రూపాయలు ఏం సరిపోతాయి. ప్రతీ గ్రామ పంచాయతీకి కోటి రూపాయలు ఇవ్వాలి. మార్చి నాటికి మూడువేల కోట్లు ఇస్తామని రేవంత్ అంటున్నారు.. అవి కేంద్రం ఇచ్చే నిధులే. కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఇద్దరు, ముగ్గురు మంత్రులు వేల కోట్లు సంపాదిస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్య సమావేశాలు నిర్వహించుకున్నారు. భూములు కొల్లగొడుతున్న ఇద్దరు, ముగ్గురు మంత్రులు భవిష్యత్‌లో జైలుకు వెళ్లడం ఖాయం. వారిపై నివేదిక తయారు చేస్తున్నాం.

**గెలిస్తే కాంగ్రెస్ పార్టీనా?**

పార్టీ గుర్తుపై జరిగే ఔంజ,్గాజ ఎన్నికలకు వెళ్లకుండా సర్పంచ్ ఎన్నికలకు వెళ్ళారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వాళ్ళను తమ వాళ్ళే అని కాంగ్రెస్ వాళ్ళు చెప్పుకుంటున్నారు. ఒక ఫిరాయింపు ఎమ్మెల్యే బయటకు వచ్చి కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని చెప్పినా స్పీకర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న అధికారులు నిజాయితీ పరులు.. వారికి స్వేచ్ఛ ఇవ్వండి. మావోయిస్టుల లిస్టులో పెట్టి మా ఫోన్లు ట్యాప్ చేశారు. ఈ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ జరుగుతున్నట్లు ఆధారాలు లేవు' అని కామెంట్స్ చేశారు.

**బీజేపీ బలంగానే ఉంది..**

మా పార్టీ నేతలమంతా కలిసికట్టుగానే ఉన్నాం. మేం కలిసి భోజనాలు కూడా చేశాం. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం జీవోలను దాచిపెడుతోంది. ఆరు గ్యారెంటీలు చర్చ జరగకుండా చేస్తున్నారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన కింద ఎన్ని ఇళ్లు ఇచ్చారు? రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి. రంగారెడ్డి జిల్లాలో నలుగురు రోహింగ్యాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు. ఓట్ల కోసం వారిని ప్రోత్సహిస్తున్నారు. భాగ్యనగరం అభివృద్ధి చెందాలంటే ఏ పార్టీ మేయర్ కావాలో ప్రజలు తేల్చుకోవాలి. గతంలో కొద్ది తేడాలో మేయర్ స్థానం పోగొట్టుకున్నాం. ఈసారి సింగిల్‌గా మేయర్ పీఠం మాదే. ఎంఐఎంకు అనుకూలంగా హైదరాబాద్‌లో డివిజన్ల డీలిమిటేషన్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మాయలో ఉంది. భాగ్యనగరంలో ఎంఐఎంతో సహవాసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎవరూ వేయడానికి సాహసం చేయరు. జూబ్లీహిల్స్ ఓటమితో కార్యకర్తలు ఆవేదన చెందారు. ఖైరతాబాద్‌లో కార్యకర్తలు కసితో ఉన్నారు. ఈ దేశంలో మైనార్టీ ప్రజలంతా క్షేమంగా ఉన్నారు. ముస్లింలతో పాటు అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లో మాత్రం హిందువులను హతమారుస్తున్నారు' అని అన్నారు.

కేసీఆర్ కుటుంబం మొత్తం తెలంగాణకు భారంగా మారిందని బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ కుమారుడు కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం" అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యల్ని కూడా బండి సంజయ్ తప్పుబట్టారు. "ఎవరి మీద విమర్శలు చేసినా మాటల తీరులో సంయమనం ఉండాలి. రేవంత్‌రెడ్డి మాట్లాడిన భాష సరైనది కాదు. ఇలాంటి మాటలు చివరకు ఆయన్నే నష్టపరుస్తాయి" అని సూచించారు. హిందూ ధర్మం ప్రతి వ్యక్తి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటుందని తెలిపారు. గతంలో కేసీఆర్ అనుచితంగా మాట్లాడినప్పుడు తాము ఖండించామని, ఇప్పుడు సీఎం రేవంత్ కూడా తన మాటలపై పునరాలోచన చేసుకోవాలని సూచించారు.

## రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎవరి తోలు తీస్తారు?

-మొదటిపేజీ తరువాయి

చార్జీలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని హరీశ్ గుర్తు చేశారు. ప్రభుత్వం కమీషన్లకే ప్రాధాన్యం ఇస్తోందని, కమీషన్ లేని పనులను కావాలని ఆలస్యం చేస్తున్నట్లు ఆరోపించారు. "విద్యార్థులు కమీషన్లు ఇవ్వలేరు కాబట్టే వారి బిల్లులు చెల్లించడం లేదేమో" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. విద్యార్థుల బిల్లుల విషయంలో గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పారని, కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని మండిపడ్డారు. "మాటలు మాత్రం ఆకాశాన్ని తాకుతాయి... చేతలు మాత్రం గడప కూడా దాటవు" అంటూ సీఎం పనితీరును ఎద్దేవా చేశారు. "నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివిడ అయినా విద్యార్థుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయంటే ఇంకెవరిని అడగాలి?" అని హరీశ్ ప్రశ్నించారు. బిల్లులు చెల్లించకపోతే తోలు తీస్తానని గతంలో సీఎం చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు ఆ తోలు ఎవరి మీద తీస్తారని నిలదీశారు. ప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం పెరుగుతోందని హెచ్చరించారు. కేసీఆర్ ప్రెస్‌మీట్ తర్వాత కాంగ్రెస్ నాయకుల్లో భయం మొదలైందని, అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. విద్యార్థుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని... లేకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. విద్య, సంక్షేమ రంగాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.

## డీ లిమిటేషన్‌కు బ్రేక్

-మొదటిపేజీ తరువాయి

వర్గాలు తెలిపాయి. వచ్చే సంవత్సరం జరగాల్సిన ఎస్ఐఆర్, జనగణనను దృష్టిలో ఉంచుకొని డీలిమిటేషన్‌ను త్వరితంగా పూర్తిచేయాలని పురపాలకశాఖ భావించింది. దానికి తగ్గట్టుగానే చకచకా డివిజన్లు, సర్కిళ్ల హద్దులకు ఈ నెలాఖరులోపు తుదిరూపు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీలకతీతంగా అటు ప్రజాప్రతినిధుల నుంచి, ఇటు ప్రజల నుంచి కూడా కుప్పలుతెప్పలుగా ఫిర్యాదులందడం, పలువురు ప్రజాప్రతినిధులు లిఖితపూర్వకంగా అభ్యర్థనలు, తదితరమైన వాటి నేపథ్యంలో తుది నోటిఫికేషన్ వెలువరిస్తే, హడావుడిగా ముగించారని విమర్శలు వెల్లువెత్తుతాయనే అభిప్రాయంతో ప్రభుత్వం ప్రస్తుతానికి బ్రేకులు వేయాలని భావించినట్లు తెలిసింది. అధికారపార్టీ ప్రజాప్రతినిధుల నుంచి కూడా ఈ అంశంపై అసంతృప్తి వ్యక్తం కావడంతో డివిజన్ల పేర్లు, హద్దులు, కార్పొరేషన్ల విభజనపై అచితూచి అడుగువేయాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్లు సచివాలయ వర్గాల ద్వారా తెలిసింది. జీహెచ్ఎంసీ ప్రస్తుత పాలకమండలికి ఫిబ్రవరి పదోతేదీ వరకు గడువుండటాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని తుది నివేదికకకు విరామమిచ్చినట్లు తెలుస్తోంది.

**విలీనంపై వివరణివ్వండి**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)లో సమీప మున్సిపాలిటీలను విలీనం చేయడంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన న్యాయ, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శులకు స్పష్టం చేసింది. తదుపరి విచారణ వచ్చే నెల 28కి వాయిదా వేసింది. ఔటర్ రింగ్ రోడ్ లోపలి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్‌లను సవాల్ చేస్తూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడకు చెందిన బీ రాజు హైకోర్టులో మూడు రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ఎల్. రవిచందర్ వాదనలు వినిపిస్తూ.. 'పిటిషనర్ తుక్కుగూడ మున్సిపాలిటీలో ఓటరు. వివాదాస్పదంగా విలీనం చేసిన మున్సిపాలిటీల్లో ఇది ఒకటి. పిటిషనర్ రాబోయే మున్సిపల్ ఎన్నికలకు పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థి అని.. విలీనం కారణంగా భూభాగ పరిధి, పాలన, స్వరూపం, జనాభా మార్పులతో ప్రత్యక్షంగా ప్రభావితమవుతున్నారు. ఆర్డినెన్స్ జారీకి ముందు తుక్కగూడ కార్పొరేషన్‌తో సంప్రదింపులు జరపాల్సి ఉంది. అలా చేయకుండా ఏకపక్షంగా విలీనం చేపట్టినందున ఆర్డినెన్స్ 9, 10, 11ల అమలును నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేయాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం1955కు చేసిన సవరణలను ఆపి వేయాలి'అని కోరారు. కౌంటర్ దాఖలుకు కొంత సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరడంతో ధర్మాసనం విచారణ వాయిదా వేసింది.

## సంపాదకీయం

# ప్రజాస్వామ్యం పరిఢవిల్లేనా?

ప్రజాస్వామ్య సౌధం నాలుగు స్తంభాలపై నిలిచి ఉంది. చట్టసభలు, కార్యనిర్వాహక శాఖ, న్యాయ వ్యవస, మీడియా. ఈ నాలుగు స్తంభాలలో ముఖ్యమైన చట్టసభలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపవలసిన బాధ్యత ఎన్నికల కమిషన్, ప్రభుత్వాలదే. ముఖ్యంగా లోక్‌సభ శాసనసభలకు ఐదేళ్లకొకసారి లేదా కాస్త ముందుగా గాని ఎన్నికలు నిర్వహిస్తుండగా మిగిలిన స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్యం చేస్తున్నారు. ఐదేళ్లు నిండిన తర్వాత వీటికి ప్రత్యేక అధికారులు నియమించి పాలన సాగిస్తున్నారే కానీ ఏదో ఒక కుంటిసాకుతో వాటికి ఎన్నికలు జరపడం లేదు. ఫలితంగా వాటికి రావలసిన కేంద్ర నిధులు విడుదల కాక అభివృద్ధి పడకేస్తున్న పరిస్థితి నెలకొంది. ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు ఎక్కడలేని ఉత్సాహం వస్తుంది. ఏదో విధంగా అబద్ధపు ప్రచారాల తోనూ, అలవికాని హామీలతోనూ ఓటర్లను ఆకర్షించవచ్చు. తమ ఓటు షేర్ పెంచుకునే ప్రయత్నం చేయవచ్చు. అధికార పక్షం బలప్రదర్శనకు, అంతో ఇంతో అధికార దుర్వినియోగానికి మంచి అవకాశం. కాగా ప్రతిపక్షాలకు విమర్శల బాణాలు సంధించడానికి, అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే దానికి సువర్ణ అవకాశం. పోటీ చేసే అభ్యర్థులకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి ఫలితాల ప్రకటన వరకు గొప్ప టెన్షన్. తెగించి ఖర్చు చేస్తున్నా అందుకు అనుకూలమైన ఫలితం వస్తుందో లేదో అన్న ఆందోళన వారిని ఆవహించి ఉంటుంది. ఎన్నికల కమిషన్ కంటపడకుండా ఖర్చు చేయాలి. అందరినీ 'సంతృప్తి' పరచుకుంటూ పోవడం అతడికి అత్యవసరం. ఈ మహా ప్రక్రియలో చివరి బకరా ఓటరు. ఆశించి భంగపడటం అతడి నైజం. అందుకే ఈ మధ్య అభివృద్ధి జరుగుతుందని, తమ జీవితాలు బాగుపడతాయని సగటు ఓటరు విశ్వసించడం లేదు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఇచ్చే సొమ్మునే ఆశిస్తున్నాడు, దానికి ఆశపడుతున్నాడు. మన వ్యవస్థలో ఎన్నికల అక్రమాలు, నిబంధనల అతిక్రమణ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. పోటీ అభ్యర్థులను బెదిరించడం, లొంగదీసుకునే ప్రయత్నం చేయడం, కొంతమంది అభ్యర్థులతో లోపాయకారి ఒప్పందాలు నేటి ఎన్నికల ప్రక్రియలో భాగమయ్యాయి. ముఖ్యంగా ఎన్నికల ముందు రోజు జరిగే అక్రమాలకు, దుర్మార్గాలకు అంతులేకుండాపోయింది. పోలింగ్‌నాడు కూడా ఓటరుకు తన ఓటు తాను వేసేంతవరకు నమ్మకం లేదు. అంటే ప్రతిచోట ఎన్నికల ప్రక్రియ అపహాస్యం అవుతుండగా ప్రజాస్వామ్యంపై విశ్వాసం సన్నగిల్లుతున్నది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారుతున్నది. జాతీయ స్థాయిలో కార్పొరేట్లు తమకు అనుకూలమైన ప్రభుత్వాల కోసం వందల వేల కోట్లు పార్టీలకు విరాళాలు ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్నాయి. గతంలో పెద్ద పదవులకు అంటే ఎంపి, ఎంఎల్ఎ లాంటి వాటికి విదేశాలలో ఉన్న వారు సైతం దేశానికి వచ్చి ఏదో ఒక పార్టీ టికెట్ సంపాదించి పోటీ చేయడం పదవులు అనుభవించడం మనకు అనుభవమే. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు అభ్యర్థులు విదేశాల నుండి 'దిగుమతి' అవుతున్నారు. కొంతమంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి లేదా పదవి విరమణ చేసి మరీ ఈ సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేశారు. అంటే వారికి 'సేవా తత్పరత' ఎక్కువవుతున్నది. మాతృభూమిని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు వారు చెప్పుకోవడం సంతోషమే. కానీ అది ఐదేళ్ల తర్వాత ఆ గ్రామ ప్రజలు ఇవ్వవలసిన తీర్పు మాత్రమే. మన దగ్గర మహిళా అభ్యర్థులు పదవులకు ఎంపికైనా కానీ వారి 'మగమహారాజు'లే పరిపాలిస్తుంటారు. అనధికార పరిపాలకులుగా చలామణి అవుతుంటారు. పదవులు మహిళలకు, అధికారాలు వారి భర్తలకు. కొన్ని సందర్భాలలో సమావేశాలకు సైతం వారి భర్తలే హాజరై చర్చల్లో పాల్గొంటూ నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరించడం శోచనీయం. మాటల్లోని మహిళాభ్యున్నతి గడప దాటడం లేదు. తరతరాలుగా జీర్ణించుకొని పోయిన పురుషాధిక్యం సమాజంలో మహిళలకు అడుగడుగునా ఆటంకాలు ఏర్పరచుతూ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. కొన్నిచోట్ల దళిత గిరిజన సర్పంచులపై ఆ గ్రామంలోని ఆధిపత్య కులాలు తమ పెత్తనం చెలాయిస్తుండటం చూస్తూనే ఉన్నాం. కొంతమంది మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు తమ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఇతర నియోజకవర్గాలను చిన్నచూపు చూస్తారు లేదా నిర్లక్ష్యం చేస్తారు. వీరు రాష్ట్రం మొత్తానికి లేదా దేశం మొత్తానికి బాధ్యులు అనే విషయం మరవడం బాధాకరం. పదవి స్వీకారం నాడు ఏ వ్యక్తికి, ప్రాంతానికి అనుచితంగా లేదా పక్షపాతంతో వ్యవహరించబోమని దైవసాక్షిగా ప్రమాణం చేస్తారు. ప్రజలు ప్రశ్నించడం మానుకున్నారు. ప్రశ్నించిన వాడి ఉనికి ప్రశ్నార్థకమవుతున్నది. అందుకే అవినీతికి అంతులేకుండా పోతున్నది. న్యాయం అందడానికి, పొందడానికి కాలము, డబ్బు ఖర్చవుతున్నాయి. సామాన్యుడి సహనానికి పరీక్షగా మారింది. రాజకీయాలలో డబ్బు జోక్యం ఎక్కువైంది. అందుకే గతంలో లాయర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, మేధావులు, సంఘ సంస్కర్తలు రాజకీయాలు నడపగా నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మద్యం వ్యాపారులు, నేరచరితులు రాజకీయాలను ఆక్రమించారు, విలువలను పాతరేశారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా రాజకీయాల పట్ల ఆకర్షితులవుతున్నారే కానీ వాటిని ప్రక్షాళన చేయలేకపోతున్నారు. అందులో విజయం సాధించలేకపోతున్నారు. రేపటి తరానికి దిశానిర్దేశం చేయలేకపోతున్నారు. రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు లాగా ఒక నిర్దిష్టమైన అర్హత లేకపోవడం ఈ వ్యవస్థ దురదృష్టం. ఓటుకు ఈసారి గిరాకీ మరీ పెరిగింది. దూరతీరాలలో ఉన్న వారు సైతం తమ సొంత ఊరుకొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు అభ్యర్థుల ఖర్చుతో. ఒక పెద్ద మనిషి ప్రత్యేకించి విదేశాల నుండి విమానంలో విచ్చేసి తన హక్కును కాపాడుకొని ఓటు విలువ తెలియజేశాడు. నిన్నమొన్నటి ఎన్నికలలో ఒకచోట ఒక ఓటు విలువ 40 వేలు పలికినట్లుగా చదివాం. కొన్ని చోట్ల కోట్లు చేతులు మారుతున్నట్టుగా చదువుతున్నాం. అంతో ఇంతో ఈ దేశంలో ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టిన టిఎన్ శేషన్ సదాస్మరణీయుడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశంలో జిల్లాకు ఒక శేషన్ కూడా సరిపోడేమో! ఆ పిల్లిమెడలో గంటకట్టేది ఎవరో? ఆశగా ఎదురు చూద్దాం. ఇక గ్రామాల్లో శాంతి నెలకొంటుందని, అవి అభివృద్ధి పథంలో సాగుతాయని కోరుకుందాం.

# మానవాళికి సవాలుగా సునామీలు



సరిగ్గా రెండు దశాబ్దాల కిందట భయంకరమైన అలలు లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాయి. 2004 డిసెంబరు 26న ఇండొనేసియాలోని సుమత్రా తీరంలో ఒక్కసారిగా భారీ కుదుపు. 9.3 తీవ్రతతో హిందూ మహా సముద్ర గర్భంలో వచ్చిన భూకంపం ప్రళయాన్ని తలపించింది. దాని ఉద్ధృతితో ఒక్కసారిగా విరుచుకు పడిన సునామీ పెను విషాదాన్ని మిగిల్చింది. ఆ భూకంపం ధాటికి 23 వేల 'హిరోషిమా' తరహా అణుబాంబులు పేలినంత శక్తి విడుదలైనట్లు శాస్త్రవేత్తలు గుర్తించారంటే అది ఎంత తీవ్రమైనదో అర్థం చేసుకోవచ్చు. భూకంప కేంద్రం నుంచి సముద్రంలో మొదలైన రాకాసి అలలు సునామీలా దూసుకొచ్చి... భారత్ సహా 14 దేశాల్లో భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. సునామీలు అరుదుగా సంభవిస్తాయి. వస్తే మాత్రం మానవాళికి అమితంగా నష్టం చేకూరుస్తాయి. క్షణాల్లో ప్రాణాలను కలర్ లిస్తాయి. ఊరూవాడ మొత్తాన్ని ఏకం చేస్తాయి. భారీగా ప్రాణనష్టం, ఆస్తినష్టానికి కారణ భూతాలు అవుతాయి. క్రీ.పూ. 426 ఆరంభంలో గ్రీకు చరిత్రకారుడు తుసైదిదేస్ తన పుస్తకం పెలిపొంనేసియన్ యుద్ధ చరిత్రలో సునామి కలుగచేసే కారణముల గురించి చర్చించి, అవి భూకంపం వల్లే సంభవిస్తాయని చెప్పాడు. ప్రపంచవ్యాప్తంగా వందేళ్లలో 58 సునామీలు సంభవించాయి. రెండున్నర లక్షల మంది మృత్యువాత పడ్డారు. 2004లో వచ్చిన సునామీతో సుమారు 2,40,000 మంది వరకు అసువులు బాసారు. మరో 48,000 మంది కనిపించకుండాపోయిన విషయం విదితమే. ఈ సునామీ 14దేశాల వారిని ప్రభావితం చేసింది. అంతకు ముందు 1960 మేలోనూ, 1945 నవంబర్‌లోనూ సునామీలు సంభవించాయి. జపాన్‌కు చెందిన గోహి అనే రైతు 1985లో సముద్రం వెనక్కి వెళ్లడాన్ని గుర్తించాడు. శబ్ద తరంగాల్లో మార్పును గమనించాడు. దీంతో సునామీ రాబోతుందని గుర్తించాడు. ప్రజలకు హెచ్చరిక చేయడానికి తన వరిపొలం మొత్తాన్ని తగుల బెట్టాడు. ఈ మంటల ద్వారా ప్రజలు రానున్న ఉపద్రవాన్ని గుర్తిస్తారని భావించి రైతు ప్రజల ప్రాణ రక్షణకు పూనుకున్నాడు. ఇలా ఆయన ప్రేరణతో 'వరల్డ్ సునామ్ అవేర్నెస్ వచ్చింది. అప్పటి వరకు సునామీ పై ముందస్తు సమాచారం అందించే కేంద్రం ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేదు. దీంతో భారత ప్రభుత్వం కూడా తేరుకుని సునామీ హెచ్చరిక కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు అప్పటికే ఇంకాయిస్ ద్వారా మహా సముద్ర సమాచార సేవలు అందుతుండడంతో దీనికి అనుబంధంగానే సునామీ హెచ్చరిక కేంద్రం నెలకొల్పింది. 2005 నుంచి 2007 వరకు ఆపరేషన్ ప్రక్రియ కొనసాగింది. 2007లో పూర్తి స్థాయిలో "ఇండియన్ సునామీ ఎర్లీ వార్నింగ్ సిస్టం" కేంద్రంగా అవతరించింది. మత్స్యకారులకు ఉపయోగకర సేవల కోసం హైదరాబాద్ లో 1999లో ప్రగతినగర్ సమీపంలో పొటెన్షియల్ ఫిషింగ్ జోన్ ఎఫెఫెడ్) గా ఇంకాయిస్ ఆవిర్భవించింది. సునామీకి ముందు మొదట సముద్రంలో భూమి కంపిస్తుంది. అలా భూప్రకంపనలు జరిగిన 5, 6 నిమిషాలకు ఇంకాయిస్‌కు సమాచారం అందుతుంది. సముద్ర భూభాగంలో అమర్చిన సిస్మో మీటర్ల ఆధారంగా శాటిలైట్ ద్వారా భూకంపనలు జరిగిన సమాచారం ఇంకాయిస్ కు చేరుతుంది. ఆ తర్వాత భూకంపం ప్రభావంతో సునామీ ఉత్పన్నమయ్యే అవకాశం ఉందా? లేదా? అనే దానిపై దృష్టి సారిస్తారు. సముద్ర జలాలకు కొద్ది కి.మీ దూరంలో ఏర్పాటుచేసిన 'సునామీ బోయ్ నెట్వర్క్' పరికరాల ఆధారంగా కెరటాల ఎత్తు, వాయు దిశను పరిశీలించి సునామీని గుర్తిస్తారు. సునామీ అన్న పదం జపనీస్ భాషకు చెందింది. హార్బర్ కెరటం అని దీని అర్థం. సునామీలు ఏర్పడినప్పుడు రాకాసి అలలు100 అడుగుల ఎత్తు వరకు వెళతాయి. పసిఫిక్ మహా సముద్రంలో రింగ్ ఆఫ్ ఫైర్ కారణంగానే 80 శాతానికి పైగా సునామీలు సంభవిస్తున్నాయి.సునామీ అలలు గంటకి 805 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఒక జెట్ విమానం స్పీడ్ ఇది సమానం. ప్రపంచంలో జపాన్ తర్వాత అమెరికాలోని హవాయి, అలస్కా, వాషింగ్టన్, ఒరెగాన్, కాలిఫోర్నియాకు సునామీ ముప్పు ఎక్కువ. అందులో హవాయి దీవులకి ఉన్న ముప్పు మరెక్కడా లేదు. ప్రతీ ఏడాది అక్కడ సునామీ సంభవిస్తుంది. ప్రతీ ఏడేళ్లకి తీవ్రమైన సునామీ ముంచేస్తుంది. హిందూ మహాసముద్రంతో అనుబంధంగా ఉన్న 28 దేశాలకు సునామీ హెచ్చరికలు మన హైదరాబాద్ నుంచే వెళ్తుంటాయని చాలా మందికి తెలియని విషయం. సముద్రాల్లో ఏర్పడే భూప్రకంపనల నుంచి సునామీ రాక.. సముద్రపు అలల ఎత్తు.. వేగం.. వాటి తీవ్రత ఏమేర ఉంటుందో నిమిషాల్లో భారత్ తో పాటు ఆయా దేశాలకు చేరవేసే 'విజ్ఞాన వాహిని' భాగ్యనగర సొంతమనే విషయం గర్వకారణం. నగర కీర్తి కెరటంగా 'ఇంకాయిస్' (భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవా కేంద్రం) పరిఢవిల్లుతోంది. ప్రపంచంలో మూడు దేశాల్లో సునామీ హెచ్చరిక కేంద్రాలు ఉంటే అందులో హైదరాబాద్ లోని ఇంకాయిస్ ఒకటి. మిగతా రెండు ఇండోనేషియా, ఆస్ట్రేలియా దేశాల్లో ఉన్నాయి. సముద్రంలో చేపలు ఎక్కువగా లభ్యమయ్యే ప్రాంతాలను గుర్తించి వారికి చేరవేసే కేంద్రంగా మాత్రమే ఉండేది. ఆ తర్వాత కొద్ది కాలానికి "ఓషియన్ స్టేట్ ఫోర్కాస్ట్ సేవలను" ప్రారంభించింది. సముద్ర భాగంలో వాయు దిశ, అలల వేగం, వాటి ఎత్తు, ఉష్ణోగ్రత వివరాలను అందించే సేవలకు అంకురార్పణ చేసింది. సునామీ, సముద్ర విపత్తులపై ఇంకాయిస్ విస్తృతమైన అవగాహన కల్పిస్తోంది. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో సునామీ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. సునామీ వచ్చే సమయంలో సంకేతాలు ఏవిధంగా ఉంటాయి, ప్రకృతి పరంగా జరిగే మార్పులు, ప్రమాదం నుంచి బయట పడేందుకు అనుసరించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తోంది. ఆయా ఆధునిక పరికరాల సునామీ రాకను గుర్తించడమే కాకుండా తీరాన్ని ఎంత సమయంలో చేరుకుంటుంది. ఎంత ఎత్తులో కెరటాలు వస్తాయి, దాని తీవ్రత ఏమేర ఉంటుందో ఇంకాయిస్ అంచనా వేస్తుంది. అలా సేకరించిన సమాచారాన్ని జిల్లా స్థాయిలో ఉండే డిస్ట్రిక్ ఎమర్జెన్సీ సెంటర్లు, రాష్ట్ర స్థాయిలో ఉండే ఎస్ఈఓసీ (స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్), జాతీయ స్థాయిలో ఉండే ఎన్ డీ ఎంపి (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ), ఎంహెచ్ఏ (మినిస్ట్రీ ఆఫ్ హోరీం సైన్సెస్) లకు వెబ్సైట్, మెయిల్, ఎస్ఎంఎస్ ల ద్వారా కేవలం పది నిమిషాల లోపే చేరవేస్తుంది. మూడు స్థాయిల్లో ఇంకాయిన్ సమాచారం అందిస్తుంది. వార్నింగ్, అలర్ట్ వాచ్ స్థాయిల్లో సందేశం పంపుతుంది.

# గర్వించదగ్గ అమరుడు ఉద్ధంసింగ్



భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వారెందరో... అయితే అమర వీరుడు ఉద్ధం సింగ్ ఆత్మార్పణం ఒక ప్రత్యేకం. కళ్ళముందే అగణిత ప్రాణాలను కిరాతకంగా తుపాకీ గుళ్ళకు బలి చేసిన శ్వేత జాతి అధికారిని హతమార్చి పగ తీర్చుకున్న సందర్భం. దేశ చరిత్రలో చెరిగి పోలేని దేశభక్తికి పరాకాష్టగా నిలిచిన ముఖ్య ఘట్టం. జలియన్ వాలా బాగ్ మారణ కాండలో ప్రాణాలతో బయట పడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చుడానికి, పగ తీర్చకోవడానికి ఏళ్ళ తరబడి నిరీక్షించి, లక్ష్య సాధనలో దేశాన్ని వదిలి, విదేశానికి శ్రమకోర్చి వెళ్ళి, సమయం కోసం వేచి ఉండి, నరరూప రాక్షసుడైన డయ్యర్ ను హత మార్చి, ఉరి తాడును ముద్దాడిన దేశం గర్వించదగ్గ అమరుడు ఉద్దమ్ సింగ్ సాహసోపేత నేపథ్యం అనన్య సామాన్యం, అపూర్వం, అసమానం. ఈ చారిత్రక నేపథ్యం గురించి తెలుసు కోవాలంటే వంద ఏళ్లు వెనకకు వెళ్లాల్సిందే.బెంగాల్ నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొద లైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి ర బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలని కట్ట బెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటు దారునిగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్త మయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోటలో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశ మైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశ మవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూలను అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకించడం ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైని కులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాల తోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి. కాల్పుల కారణం వందలమంది మరణిం చారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది మహిళలు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయ పడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు.పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 మైన జలియన్ భాగ్ లో చాలా శాంతియుతంగా వేల మంది సామాన్య పౌరులు సమావేశం పోలీసులతో చుట్టు ముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. షేర్ సింగ్ (ఉధం సింగ్) 1899 డిసెంబర్ 26 న పంజాబ్ లో సంగ్రూర్ జిల్లా సునం అనే గ్రామం లో కాంబోజి సిక్ కుటుంబంలో జన్మించారు. తండ్రి తెహల్ సింగ్ పొరుగు గ్రామమైన ఉపాల్ లో జమ్ము రైల్వే క్రాసింగ్ కాపలా దారుగా జీవనం సాగించేవారు. ఉద్ధం సింగ్ తల్లి 1901లో తండ్రి 1లో చనిపోయారు. షేర్ సింగ్ (ఉధం సింగ్ ) వారి తల్లి తండ్రులు చనిపోయాక అన్న ముక్తా సింగ్ తో కలిసి అమృత్ సర్ లో సెంట్రల్ ఖల్సా అనాథ ఆశ్రమంలో చేరారు. అక్కడ సిక్కులకి మతపరమైన దీక్ష చేసి అక్కడ వారి చేత ఉద్ధం సింగ్ అనే పేరుని స్వీకరించారు. మెట్రిక్యు లేషన్ చదువు 1918లో పూర్తి చేసి 1919లో ఆ అనాథ ఆశ్రమం నుండి బయటకి వచ్చాడు. జలియన్ వాలా బాగ్ సంఘటనలో యువకుడైన సింగ్ కూడా ఉన్నాడు. అమానుష దాడి తన కళ్ళ ముందే జరగడంతో హత్యాకాండకు సూత్రధారి అయిన డైయరు, జెనరల్ మైకెల్ ఒడ్వాయర్ ను హత మార్చడానికి ప్రతీకారాన్ని తీర్చు కోవటానికి ప్రతిన బూనాడు. భగత్ సింగ్ విప్లవ భావాలకి ఆకర్షితుడై 1927 న భగత్ సింగ్ ఆదేశాల మేరకు విదేశాలనుండి తుపాకులు తెస్తు పోలీసులకు దొరికి 1931 వరకు జైలు జీవితం గడిపాడు. విప్లవ వీరుడు భగత్ సింగ్ ను ఉరి తీయడం సింగ్ ను కలచి వేసింది. జైలు నుండి విడుదల అయిన తరువాత చదువు పేరుతో పేరు మార్చుకుని, పోలీసుల నిఘా నుండి తప్పించు కుని కాశ్మీర్, జర్మనీ మీదగా లండన్ చేరాడు. డైయ్యర్ ని హత్య చేయడానికి పగబట్టి 9 సంవత్సరాలు ఎదురు చూసి 21 సంవత్స రాల తరువాత మార్చ్ 1940 మార్చి 13 న లండన్ కాక్స్ టన్ హాల్ లో డయర్ ని అందరు చూస్తుండ గానే తుపాకీతో కాల్చి హత్య చేసి ప్రతీకారం తీర్చుకుని పోలీసులకి స్వచ్ఛందంగా పట్టుబడి తను చంపిన కారణాన్ని నిర్భ యంగా చెప్పాడు. దీంతో జూన్ 4, 1940 న, ఓల్డ్ బెయిలీలోని సెంట్రల్ క్రిమినల్ కోర్టులో, జస్టిస్ అట్కిన్సన్ మరణశిక్ష విధించాడు. జూలై 31, 1940 న, ఉధమ్ సింగ్ ను లండన్ లోని ,పెంటన్ విల్లే జైలులో ఉరి తీశారు.

# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం





## ఇరుముడితో శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు..

**నిజాంపేట,డిసెంబర్25(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో గురువారం గురుస్వాములు కృష్ణమూర్తి రామచంద్రం ల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...41 రోజులు అయ్యప్ప స్వాములు కటోర ఉపవాస దీక్షలను పూర్తిచేసుకుని అయ్యప్పస్వామి వారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి ఇరుముడితో శబరి యాత్ర బయలుదేరమన్నారు.ఇదే సంకల్పంతో మళ్లీ సంవత్సరంలోగా అయ్యప్ప సన్నిధి ఆలయంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కంకణ బద్ధులమవుతామని తెలిపారు.ఆ హరిహర పుత్రుని అయ్యప్పస్వామి కృపతో గ్రామ ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు.అనంతరం అయ్యప్ప స్వాములు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి శోభయాత్రగా ఇరుముడితో శబరి కొండ హరిహరపుత్ర దర్శన భాగ్యం కొరకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు ప్రదీప్ రెడ్డి,మణికంఠ శ్రీకర్ చంద్ర శేఖర్,మనోహర్,శ్రావణ్, కృష్ణకాంత్ సతీష్ కన్నె స్వాములుపంజా శ్రీనివాస్, హరి,బన్నీ కల్వకుంట సర్పంచ్ అందే కొండల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్,రంజిత్ గౌడ్,బాల్రెడ్డి ధనుంజయ,డాక్టర్ బిక్షపతి,రెడ్డిశెట్టి రవీందర్ వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,మావురం రాజు, అబ్దుల్అజీజ్,తదితరులు పాల్గొన్నారు.

# గ్లోరి పెంత్తు కోస్తు చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**నిజాంపేట,డిసెంబర్25(సూర్యరేఖ)**మండల వ్యాప్తంగా గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు నిజాంపేట మండలంలోని చల్మెడ గ్రామంలోని గ్లోరీ పెంత్తు కోస్తుల్ చర్చ్ మెదక్ జిల్లా పాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుక సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రైస్తవ బంధువుల మధ్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నామని,గత 20 సంవత్సరాల నుండి క్రైస్తవ భక్తి కార్యక్రమాలను గ్రామంలో నిర్వహిస్తు న్నామని అలాగే గ్రామంలోని వితంతులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే క్రైస్తవ దినమును గుర్తించి జిల్లాలోని చర్చిలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రూ.30 వేలు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తపరుస్తూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు నియోజకవర్గ ప్రజలపై ప్రభువు దీవెన ఉండాలన్నారు. అనంతరం నూతన గ్రామ సర్పం చ్,ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం,ఉప సర్పంచ్ ఆకులమహేంద ర్,ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి,వార్డు సభ్యులు బొమ్మెన స్వామి,సంఘ పాస్టర్లు సామెల్,మోజేష్, సంఘ కమిటీ సభ్యులు నవీన్ స్వామి చంద్రం సైదయ్య,వడ్డే నవీన్ బెస్తఅనిత సాకలి ఎంకమ్మ క్రైస్తవ బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# హబ్సిగూడ జిజికాలనీ జివైపిఎస్ వై చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు






**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి**

**ఉప్పల్,డిసెంబర్25(సూర్యరేఖ)** హబ్సిగూడ జి.జికాలనీలో జివైపిఎస్ వై చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.వారితోపాటు హబ్సిగూడ అధ్యక్షులు గన్నారం విజయకుమార్ హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్రనాయక్ (ధర్మా), లు పాల్గొని జిజికాలనీ సభ్యులతో కలిసి క్రిస్మస్ కేక్ చేశారు.అనంతరం కంది శ్రవణ్ కుమార్ రెడ్డి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...అందరికి ముందుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.శత్రువుల పట్ల క్షమాగుణం కలిగి ఉండాలని యేసుక్రీస్తు సందేశం ఇచ్చారనివారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ పన్నీర్ హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయకుమార్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్,డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న,డివిజన్ కార్యదర్శి సుమన్,సాయి కిరణ్,శ్రీను,శివ,సాయి కుమార్ రవి,ఖలీం తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి రాడగంబాల బస్తీ పరిశుద్ధాత్మ అగ్ని సంఘం చర్చిలో క్రిస్మస్ వేడుకలు..

**బెల్లంపల్లి,డిసెంబర్25(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని రాడగంబాల బస్తీ పరిశుద్ధాత్మ అగ్ని సంఘం చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో నీల్ లమార్క్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జటాయు కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున బ్యూటీ ఉత్పత్తుల కిట్‌లు,పరిమళ ద్రవ్యాలను పాస్టర్ అనితకు,అలాగే తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రావణ్ భోగకు అందజేశారు.క్రిస్మస్ కేక్ కట్ చేసి సంఘ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.పరిశుద్ధాత్మ




దేవుని ఆశీస్సులతో సమాజంలో ప్రేమ,ఐక్యత, సంతోషం పెరగాలని ఈ సందర్భంగా ప్రార్థించారు.

## మిత్రకృష్ణ నివాసంలో వైభవంగా అయ్యప్పస్వామి పూజ..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్25(సూర్యరేఖ)**గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్ కాలనిలో ప్రముఖ సంఘ సేవకులు,మిత్ర అసోసియేట్ ఛైర్మెన్,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీసేల్ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ)సన్నిధానంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం.పుష్య మాస శుద్ధ పంచమి గురువారం జ్ఞానేశ్వర్ గురుస్వామీ కరకమలములచే అయ్యప్పస్వామి మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా విశేష పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో అయ్యప్పస్వామికి మిత్రకృష్ణ,మిత్ర అభిషేక్ చేతులమీదుగా పంచామృతా అభిషేకాలు,పసుపు కుంకుమ చందన అభిషేకాలతో పాటు అష్టోత్తరం,మహా మంగళ హారతి చేపట్టారు.ఈ కార్యక్రమంలో అభిలాష్ స్వామి,శ్రీధర్ సుంచు,క్యాస ప్రభాకర్ లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అయ్యప్పస్వామి వారి పూజా కార్యక్రమాలను తిలకించి,తీర్థ ప్రసాదములు స్వీకరించి అయ్యప్ప స్వామి అనుగ్రహామునకు పాత్రులైనారు.

## క్రిస్మస్ కానుక చర్చలకు మిఠాయిలు పంపిణీ..

**మాజీ సొసైటీ చైర్మన్ కేసర వెంకటేశ్వర్ రెడ్డి**



**ఖమ్మం,డిసెంబర్25(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం కొర్లగూడెం గ్రామపంచాయతీలోని చర్చలకు క్రిస్మస్ సందర్భంగా మాజీ సొసైటీ చైర్మన్ కేసర వెంకటేశ్వర్ రెడ్డి మిఠాయి పంపిణీ చేశారు.గ్రామ ప్రజలకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి చర్చికి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణపురం వార్డు సభ్యులు గొల్లమందల రవికాంత్ ద్వారా అందజేయడం జరిగింది.వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని కృపా కటాక్షం కలగాలని సొసైటీ మాజీ చైర్మన్ కేసర వెంకటేశ్వర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## వాజపేయి జీవితం,పరిపాలనాదక్షత నేటి తరానికి ఆదర్శం..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్25(సూర్యరేఖ)**కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ లోని అన్నపూర్ణ ఆలయం ప్రాంతంలో డివిజన్ అధ్యక్షులు తాళ్ల రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,భారతదేశ మాజీ ప్రధాని,భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజపేయి 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ అమర్ సింగ్,అతిథిగా సీనియర్ నేత సునీల్ యాదవ్ పాల్గొని అటల్ బిహారి వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆయన రాజకీయ నైతికత,విలువలు,పరిపాలన దక్షత నేటికీ ఆదర్శదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్య దర్శి మల్లేష్ యాదవ్,వెంకటేష్ జోషి,ఎం.వెంకటేష్ పి.శ్రీనివాస్ రామకృష్ణచారి,గణేష్,ఆకాష్ సింగ్,సచిన్ కమలేకర్,కరుణా కుమారి రామకృష్ణ,యాదగిరి,దాసు,డి.శ్రీనివాస్ అంబికసాగర్,అక్షయ్ సింగ్ వినయ్ మనోజ్,రాజన్న,యాదగిరి,రజనీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# వాజ్ పేయి..నేటి తరానికి ఆదర్శం

**వాజ్ పేయి స్ఫూర్తితో దేశ ప్రజలకు నీతివంతమైన పాలన..**
**పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్**



**రాజేంద్రనగర్,డిసెంబర్25 (సూర్యరేఖ)** భారతరత్న,మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి ఆదర్శాలు నేటి యువత అలవరుచుకోవాలని పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీతగౌరీ శంకర్ అన్నారు.వాజ్ పేయి 101వ జయంతిని అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సంగీత గౌరీ శంకర్ వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. నేటి తరానికి ఆయన ఆదర్శం అని కొనియాడారు. ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశ అభివృద్ధికి పాటుపడ్డారని గుర్తు చేశారు.వాజ్ పేయి హయాంలో ఎన్నో సంస్కరణలు,అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలతో భారత్ అనేక రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు.వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల జీవన స్థితిని మెరుగుపరిచేలా కల్పించామన్నారు. సడక్ యోజనతో రహదారుల అభివృద్ధి చేశామని చెప్పారు.కార్గిల్ విజయం పోఖ్రాన్ అణు పరీక్షలతో ప్రపంచానికి భారత శక్తి సామర్థ్యాలు చాటిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్ పేయి అని కొనియాడారు.వాజ్ పేయి సేవలు నిస్వార్థంగా ఉండేవని గ్రామ సడక్ యోజన టెలికాం రంగంలో ఎనలేని సేవలు అందించిన మహా నాయకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడం సుధాకర్,అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్ జగన్ రమేష్,జయానాథ్ రెడ్డి శశికాంత్ శర్మ రవీందర్ రెడ్డి,అశోక్ ఉమామహేశ్వరి హరి నరేష్ సతీష్ శివ,బీస భరత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వాజ్ పేయి దేశాభివృద్ధిలో కీలక మార్పులు తీసుకువచ్చిన స్ఫూర్తిప్రదాత

**దేశ గమనాన్ని మార్చిన నేత వాజ్ పేయి..**
**ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు..**
**నివాళులర్పించిన బీజేపీ నాయకులు**





**రాజేంద్రనగర్,డిసెంబర్25(సూర్యరేఖ)** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి నేటి యువతకు ఆదర్శమని ఎస్సీ మోర్చ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ జోగి రవి,ఓబీసీ స్టేట్ లీడర్ అడికె రాజు,లు అన్నారు.ప్రజలు ఇప్పటికీ అటల్ బిహారీ వాజ్ పేయిని గుర్తు చేసుకుంటున్నారని వివరించారు.గురువారం రాజేంద్రనగర్ సర్కిల్లో కాటేదాన్‌లో బీజేపీ మైలార్ దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో వాజ్ పేయి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడంతో పాటు, ఆయన ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో చేసిన గొప్ప సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశాభివృద్ధిలో కీలక మార్పులు తీసుకువచ్చిన స్ఫూర్తిప్రదాతగా వాజ్ పేయి అని అభివర్ణించారు. గొప్ప దార్శనికత దూరదృష్టి, ఆదర్శవంతమైన నేతగా దేశ చరిత్రలో నిలిచారని కొనియాడారు. ఆధునిక భారత్ నిర్మాణంలో అటల్ జీ కీలకపాత్ర పోషించారని రాజకీయాలలో విలువలకు పట్టం కట్టారన్నారు. ప్రధానిగా పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణల కు బాటలు వేస్తే అనంతరం ఆస్ఫూర్తిని వాజ్ పేయి కొనసాగించారని తెలిపారు.వాజ్ పేయి దూరదృష్టి కలిగిన వ్యక్తి అని,జాతీయ రహదారులు, పోర్టులు అనేకం ఆయన పాలనా కాలంలోనే ఊపిరి పోసుకున్నాయన్నారు.తన పాలనా దక్షణతో అజాతశత్రువుగా కీర్తింపబడ్డా రని తెలిపారు. 1999 కార్గిల్ యుద్ధ సమయం లో ఆయన చూపిన దృఢమైన నాయకత్వం పాకిస్తాన్‌పై భారత సైన్యం చేసిన ధీటైన ప్రతిదాడి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.అదే విధంగా స్వర్ణ చతుర్భుజ రహదారి ప్రాజెక్టు,ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన,సర్వశిక్ష అభియాన్ టెలికాం మౌలిక వసతుల రంగాల్లో సంస్కరణలు వంటి పథకాల ద్వారా దేశ అభివృద్ధికి,జాతీయ భద్రతకు ఆయన అందించిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్,బొమ్మ రాజు నర్సింహా, జగన్ వెంకట్ రమణ గుప్తా,కే.శ్రవణ్ కుమార్ బల్ల శ్రీనివాస్ యాదవ్,గూడూరి అంజి,వై ప్రభాకర్ జోగు నగేష్,రామారావు శేఖర్ చంద్రశేఖర్ కొండల జేఎం శ్రీనివాస్,డి వేణు సురేష్ యాదవ్, విజయ్, గణేష్,మహేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ వర్సిటీపై కుట్రలు మానుకోవాలి

**ప్రగతి బాటలో తెలంగాణ వ్యవసాయ వర్సిటీ..**
**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య**





**రాజేంద్రనగర్,డిసెంబర్25(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య సమర్థవంతమైన నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిరంతరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. రైతులు విద్యార్థులు వ్యవసాయరంగ అభివృద్ధి లక్ష్యంగా విశ్వవిద్యాలయం అనేక కీలక సంస్కరణలను అమలు చేస్తోంది.ఈ సందర్భంగా తెలంగాణ అగ్రికల్చర్ సైంటిస్ట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ ఓదెల సంపత్ మాట్లాడుతూ...వ్యవసాయ కూలీల కుటుంబాలకు బీఎస్సీ (వ్యవసాయం)సీట్ల కేటాయింపు,డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాములు,అమెరికాలోని కాన్సాస్ విశ్వ విద్యాలయం,ఆస్ట్రేలియాలోని సిడ్నీ విశ్వవిద్యాల యం వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో ఎంఓయూలు వ్యవసాయంలో కృత్రిమ మేధ ప్రవేశం,మూడు కొత్త వ్యవసాయ కళాశాలల ఏర్పాటు మేనేజ్‌మెంట్ కోటా ఫీజును రూ.14 లక్షల నుంచి రూ.5 లక్షలకు తగ్గింపు,రైతుల ప్రయోజనార్థం15 కొత్త తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాల స్థాపన,రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతులకు నాణ్యమైన విత్తనాలు వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సంస్కరణల వల్ల తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ఒక ఆదర్శ విశ్వవిద్యాలయంగా ఎదుగుతోందన్నారు. అయితే దురదృష్టవశాత్తు విశ్వవిద్యాలయంలోని కొంతమంది వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం విశ్వవిద్యాలయం పై,అధికారులు మీద అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు.అయితే వ్యవసాయ విశ్వవిద్యాలయ కుటుంబం మొత్తం ఏకమై,రైతాంగం సంక్షేమం,విశ్వవిద్యాలయ అభివృద్ధి దిశగా పనిచేస్తుందనే విషయం స్పష్టంగా తెలియజేశారు.వీసీ ప్రొఫెసర్ ఆల్దాస్ జనయ్య నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశంలోనే నంబర్ వన్ విశ్వవిద్యాలయంగా నిలవాలన్నదే తమ లక్ష్యమన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**రాజేంద్రనగర్,డిసెంబర్25(సూర్యరేఖ)** క్రిస్మస్ వేడుకలు శాంతి, ఐకమత్యాన్ని చిహ్నంగా నిలుస్తాయని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు.గురువారం క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి. కార్తీక్ రెడ్డిలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ...క్రిస్మస్ ను పురస్కరించుకొని కేక్ కట్ చేయడం సంతోషంగా ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో కె.సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

## వాజపేయి నాయకత్వంలో భారతదేశం ఎన్నోరంగాల్లో సంస్కరణలు చూసింది.

**భాజపా గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు గంజి రఘునాథ్**



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్25(సూర్యరేఖ)** కార్వాన్ ప్రాంతంలో దేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భాజపా గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు గంజి రఘునాథ్ పాల్గొని వాజపేయి చిత్రపటంకు పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ ప్రధాని వాజపేయి నాయకత్వంలో భారతదేశం ఎన్నోరంగాల్లో సంస్కరణలు చూసిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ డివిజన్ బిజేవైఎం అధ్యక్షుడు గోవింద ఉపాధ్యక్షుడు అభిలాష్ సాగర్,ప్ర.కార్యదర్శి ధనంజయ్,తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య భారతి హై స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..




**ఉప్పల్,డిసెంబర్25(సూర్యరేఖ)**ఉప్పల్ గణేష్ నగర్ లోని చైతన్య భారతి హైస్కూల్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.విద్యార్థులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని వివిధ రకాల క్రిస్మస్ సాంగ్స్ ని పాడడం జరిగింది.వివిధ రకాల వేషాదారులతో పాఠశాలలో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ వేములకొండ వెంకన్నగౌడ్ వైస్ ప్రిన్సిపాల్ శోభగౌడ్, కాలనీ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగులవంచ శ్రీకోదండ రామాలయంకు రూ.2.50 లక్షల(ఎఫ్.డి)చేసిన ఎన్ఆర్ఐ



**ఖమ్మం,డిసెంబర్25 (సూర్యరేఖ)** చింతకాని మండల పరిధిలోని అమెరికాలో నివాసం ఉంటున్న నాగలవంచకు చెందిన యెనిశెట్టి నవీన్ కుమార్,సాయిభవాని ఫ్రాన్సి లు నాగులంచ శ్రీకోదండ రామాలయం,కు రూ. 2.50లక్షలు ఫీక్సడు డిపాజిట్ చేశారు.ఇట్టి పిక్స్ డిపాజిట్ పై ప్రతి నెల వచ్చే వడ్డీని మాత్రమే స్వామి వారి కార్యక్రమాలకు మరియు ఆలయ వినియోగానికి మాత్రమే వినియోగించాల్సి ఉంటుందని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ తల్లిదండ్రులు యెనిశెట్టిరాజేశ్వరరావు,మాధవి,గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ,వెచ్చా మంగయ్య, ఇమ్మడి శెట్టి నారాయణరావు,సిలివేరు సైదులు, యల్లంపల్లి చిన్న అప్పారావు,కొత్తమాసు నరేష్, సామినేని లక్ష్మీరాజ్యం,ఆత్మకూరి కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా పలు చర్చలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**ఖమ్మం,డిసెంబర్25(సూర్యరేఖ)** కల్లూరులోని పలు చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని మానవాళికి పిలుపునిచ్చారు. ముందుగా కల్లూరులోని బేతేస్తా ప్రార్థన మందిరం,కృప సత్య మందిరం టీజిఎం మినిస్ట్రీ చర్చ్,ఇమ్మానియేల్ బాపిస్టు చర్చ్ శాంతినగర్లలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ఆయన ప్రసంగించి దైవజనులు అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.ఆయా చర్చిలలో కేకులు కట్ చేసి,టిజియం చర్చినందు వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు,సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్,కల్లూరు మాజీ జెడ్పిటిసిలులక్కినేని రఘు,మేకల కృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు,బీఆర్ఎస్ పార్టీ యువజన శాఖ మండల అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ, పెద్దబోయిన మల్లేశ్వరరావు కొరకొప్పు. ప్రసాద్, ముస్లిం మైనార్టీ మండల సదర్ సయ్యద్,రావుఫ్ పార్టీ నాయకులు,రాయి సూర్యనారాయణ, వల్లభనేని రవి,కాటేపల్లి రజనీకాంత్, అజ్మీర జమలయ్య,బానోతు కృష్ణ,చారు గుండ్ల సందీప్ శంకర్రావు పిచ్చిరెడ్డి బుర్రి. నర్సింహారావు,కొత్తపల్లి వెంకటేశ్వర్లు,టైలర్ ప్రసాద్,దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్ రాచప్రోలు రాజశేఖర్ ఏనుమల శివ,కంచ పోగు సురేష్ మౌర్య గౌరీ అదూరి కిరణ్, వెంగళ వెంకటేశ్వర్లు ఖమ్మంపాటి రమేష్ (కార్), గద్దల శంకర్రావు ఖమ్మం పాటి లక్కి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు..





**కొల్చారం,డిసెంబర్25(సూర్యరేఖ)** క్రిస్మస్ పండుగ సందర్భంగా మెదక్ జిల్లా కొల్చారం మండల వ్యాప్తంగా నాయిని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ సంగాయిపేట్ రంగంపేట్,పైతర, కోనాపూర్,ఏనగండ్ల వరిగుంతం,నైన్ జలాల్పూర్ గ్రామంలో ముఖ్యఅతిథులుగా నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ లంబాడి దేవ్ సింగ్ ఉపసర్పంచ్ నాయిని వెంకట నరసింహులు చేతుల మీదుగా కేక్ కట్ చేయించి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు మరియు పాస్టర్ జైపాల్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను జరుపుకోవడం జరిగింది.చిన్నగంపూర్ గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,ఉపసర్పంచ్ నర్సింలు,సీనియర్ నాయకులు సావిత్రిరెడ్డి,మాజీ ఎంపీటీసీ వడ్ల లక్ష్మీపతి,పాల్గొన్నారు.అనంతరం సర్పంచికి వార్డు సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిన్న ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జలాల్పూర్ గ్రామ సీనియర్ నాయకులు చిన్న రాయన్న ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ వార్డు మెంబర్లు గంగస్వామి రమేష్,నాయకులు యేసు రాజు,కిష్టయ్య,నాగరాజు, టిల్లు,క్రైస్తవ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాందాస్ అథవాలే 66వ పుట్టిన రోజు వేడుకలు



**మందమర్రి,డిసెంబర్25(సూర్యరేఖ)** రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎ)జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సామాజిక న్యాయ,సాధికారతశాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలే 66వ పుట్టిన రోజు వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.గురువారం పట్టణంలోని మార్కెట్ సెంటర్ లో ఆర్పిఐ (ఏ)నాయకులు కేకును కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్పిఐ (ఏ)జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్ మాట్లాడుతూ...మహారాష్ట్రలోని షెడ్యూల్డ్ కులాల నుంచి వచ్చిన నాయకుడు,డా బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆర్పీఐ(ఎ)ను నడుపుతున్నారని తెలిపారు.లోక్ సభలో సొంత ఎంపీలు లేని పార్టీ నేతకు మోదీ కేబినెట్లో ఆయన వరుసగా మూడోసారి కూడా చోటు దక్కించుకున్నారని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పార్టీని ప్రజల ముందుకు తీసుకువెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తున్నామన్నారు.ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలు సరిగా అమలు కావడం లేదని విమర్శించారు.తక్షణమే ప్రభుత్వం 500 సిలిండర్, కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వృద్ధాప్య వికలాంగుల పెన్షన్లను తక్షణమే పెంచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఎండగడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్పిఐ (ఎ) జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఎండి యాకూబ్,సీనియర్ నాయకులు పులిపాక శ్రీనివాస్, మామిడిపల్లి ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ,త్యాగం,శాంతి మానవత్వానికి ప్రతీక క్రిస్మస్ పండుగ

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**మందమర్రి,డిసెంబర్25(సూర్యరేఖ)** ప్రేమ,త్యాగం,శాంతి మానవత్వానికి ప్రతీక క్రిస్మస్ పండుగ అని కార్మిక,గనులశాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.పట్టణంలో బేతెస్థ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా కార్మిక,గనులశాఖ మంత్రి డా.గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొని మాట్లాడుతూ...ముందుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.యేసుక్రీస్తు బోధనలు సమాజానికి దారి చూపే మార్గదర్శకాలు అని తెలిపారు.అన్ని మతాలు సమానమనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని,ప్రతి వర్గానికి న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.బేతేస్త మినిస్ట్రీస్ ఫౌండర్ పాస్టర్ జైపాల్ రెడ్డి క్రీస్తు ప్రేమను తెలియపరుస్తూ చక్కని వర్తమానం అందించారు.దేవున్ని స్తుతించి కొరియోగ్రఫీ పాటలు స్కిట్ అలాగే క్యాండిల్ సర్వీస్ కూడా చేశారు. అనంతరం భోజనాలు స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బేతెస్థ మినిస్ట్రీస్ ప్రతినిధులు,క్రైస్తవ మత పెద్దలు,స్థానిక నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**మందమర్రి,డిసెంబర్25(సూర్యరేఖ)** జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర కార్మిక గనులశాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. పట్టణంలోని14వ వార్డు భగత్ సింగ్ నగర్ నుంచి శ్రీపతినగర్ వరకు సింగరేణి డిఎంఎఫ్టి నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,ఇతర అధికారులతో పాటు మంత్రి వివేక్ పాల్గొని రోడ్డు పనులకు గురువారం భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అభివృద్ధిలో వెనుకబడిన చెన్నూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. గతంలో మందమర్రిలో రోడ్లు డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయని, రోడ్డు నిర్మాణంతో పట్టణంలో రవాణా సౌకర్యం మెరుగుపడి,పట్టణ ప్రజలకు ఉపశమనం కలుగుతుందన్నారు.చెన్నూర్ నియోజకవర్గం నుండి తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక ద ృష్టి సారించానని ఇప్పటివరకు 70 శాతం అభివ ృద్ధి పనులు పూర్తయ్యాయని తెలిపారు.పట్టణ గ్రామాలు ప్రాంతాల తేడా లేకుండా మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. చెన్నూరు నియోజకవర్గంలోని చెన్నూర్ మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో పలు అభివ ృద్ధి పనుల కోసం50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో రెండు స్మశాన వాటికలు, అంబేద్కర్ భవన నిర్మాణంతో పాటు పలు కుల సంఘాల భవనాల నిర్మాణానికి క ృషి చేస్తున్నట్టు ఆయన హామీ ఇచ్చారు.అభివ ృద్ధిలో వెనుకబడిన చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో క ృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,స్థానిక అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ కి అప్లై చేసుకోవడానికి వెబ్ సైట్ (ఈ పాస్)అందుబాటులో ఎస్.టి.ప్రీ,మెట్రిక్ స్కాలర్ షిప్ 2025-26

5-8 తరగతుల ఎస్సీ విద్యార్థులకు కొత్త స్కీం..

9-10 తరగతుల ఎస్సీ విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్25 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే స్కాలర్ షిప్ కి అప్లై చేసుకోవడానికి వెబ్ సైట్ (ఈపాస్) అందు బాటులో ఉంది.స్కాలర్ షిప్ అమౌంట్ సంవత్సరానికి 5వ–8వ,ఆడపిల్లలకు రూ.1500–5 వ,–8వ,మగపిల్లలకు రూ.1000, రాజీవ్ విద్యాదీవెన. 9వ10వ,తరగతిడే,స్కాలర్ వారికి రూ.2250 సంవత్సరానికి.దరఖాస్తు చేయుటకు కావాల్సినవి –ఫోటో–ఆధార్ కార్డు బ్యాంక్ పాస్ బుక్–రేషన్ కార్డుకులం సర్టిఫికేట్ జిరాక్స్– ఆదాయం సర్టిఫికేట్ ఒరిజినల్,కావున విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులపై ధ్రువపత్రాలను ప్రధానోపాధ్యాయులకి సకాలంలో అందజేయగలరని మనవి.ఈపాస్ ద్వారా పూర్తి చేసిన దరఖాస్తులను మంజూరు కొరకు జిల్లా గిరిజన సంక్షేమ అభివ ృద్ధి అధికారి కార్యాలయం,రూము నెంబర్ 123,మొదటి అంతస్తు,ఐడిఓసి,మహబూబ్ నగర్ కు పంపవలెను.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,పూడూరి జితేందర్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్25(సూర్యరేఖ)** ఉప్పల్ సాయిరాంనగర్ కాలనీలోని రేహెూబొత్ మినిస్ట్రీస్,రామంతాపూర్ చర్చికాలనీలోని లూర్దు మాత చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీ ఆర్ఎస్ సీనియర్ నేత పూడూరి జితేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి వివేక్ కు రాంబాబు వినతి..



**మందమర్రి,డిసెంబర్25(సూర్యరేఖ)** స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం స్థానంలో నూతన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాంబాబు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామికి వినతిపత్రం అందజేశారు.గురువారం పట్టణ పర్యటనకు వచ్చిన మంత్రికి ఈ మేరకు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మొయ్య రాంబాబు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మొయ్య రాంబాబు మాట్లాడుతూ...వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి పట్టణంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.అంతేకాకుండా పట్టణంలోని సిఎస్ఐ చర్చి సమీపంలో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి,అంబేద్కర్ కాంస్య విగ్రహానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘనీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాసిపేట కల్వరి చర్చి తనకు హాజరైన మంత్రి వివేక్ వెంకటస్వామి..



**బెల్లంపల్లి,డిసెంబర్25 (సూర్యరేఖ)** సోమగూడెం సమీపంలోని కల్వరి చర్చిలో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఆయన క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొని చర్చి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రార్థన అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యత,పరస్పర గౌరవం, మానవ సేవ ఎంతో ముఖ్యమని,ప్రజలు సహకారం చూపుతూ సమాజ అభివృద్ధికి ముందుంటే మాత్రమే సాకారం సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు సమాన న్యాయం సంక్షేమం అందించేందుకు కృషి చేస్తోందని చెప్పారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... మానవత్వం పరస్పర సహకారం సానుకూల చిత్తుతో జీవించడం సమాజానికి మార్గదర్శకమని అన్నారు. అందరూ కలసి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజాన్ని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. చర్చ్ పాస్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ... శాంతి ప్రేమ,సేవ అనే విలువలు సమాజానికి పునాది అని, ప్రజాసేవలో ముందుకొస్తున్న నాయకులు, అధికారులు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్చ్ ప్రతినిధులు, స్థానిక నాయకులు,క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ లో కన్నుల పండుగగా క్రిస్మస్ వేడుకలు





**రాజేంద్రనగర్,డిసెంబర్25(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గురువారం క్రిస్మస్ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.క్రైస్తవుల ఆరాధ్యదైవమైన యేసు ప్రభువు జన్మదినాన్ని గుర్తు చేసుకుంటు చర్చీలలో ప్రత్యేక ఆరాధనలు చేశారు. అత్తాపూర్ తేజస్వీనగర్ కాలనీలో గల త్రినీటి కాథడ్రెల్ చర్చిలో జరిగిన క్రిస్మస్ ఆరాధనలో ఆ చర్చి సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఏబీ జోసెఫ్ కిషోర్ బైబిల్ సందేశాలను అందజేశారు.వందల సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు క్రిస్మస్ ఆరాధనలలో పాల్గొన్నారు.రాజేంద్రనగర్ మన్నా చర్చిలో పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధనలు జరిగాయి.మహిళలు పాటలు పాడి దేవుని మహిమ పరిచారు.కార్యక్రమంలో సిస్టర్ సీహెచ్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

**వివిధ చర్చీలలో...**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ చర్చీలలో ఆయా చర్చీల పాస్టర్ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు, ఆరాధన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉప్పర్పల్లి లో రెవరెండ్ కె సుందర్ పాల్,బుద్వేల్ లో రెవరెండ్ కెనతానియేల్,సిస్టర్ ఎస్ యేసుమణి, పాస్టర్ గుంటి డానియేల్, ప్రణీత్ కుమార్, రాజేంద్రనగర్ లో రెవరెండ్ జాన్ బైరోస్,పీడీపీ చౌరస్తాలోని హ్యాపీహోమ్స్ కాలనీలో గల గాస్పెల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ కు చెందిన రెవరెండ్ డాక్టర్ జి.విజయ భూషణం రెవరెండ్ డాక్టర్ ప్యాట్రిక్, రాజేంద్రనగర్ లో పాస్టర్ అరుణ్ కుమార్,పాస్టర్ అబ్రహాం ఉప్పర్పల్లి హోరేబు చర్చిలో రెవరెండ్ పి.స్వరకుమార్ ఎర్రబోడలో పాస్టర్ మధు అత్తాపూర్ లో రెవరెండ్ జేపీ పాల్,రెవరెండ్ సామ్యూల్ రాజు, రెవరెండ్ యేసురత్నం. శివరాంపల్లిలో పాస్టర్ ప్రమోద్ సిస్టర్ పద్మ ఇశ్రాయేల్, పాస్టర్ ప్రభాకర్, పాస్టర్ బట్టు శ్రీకాంత్.శాస్త్రీపురంలో రెవరెండ్ థామస్ కురియన్,కాటేదాన్ లో రెవరెండ్ జె.పాల్



దేవరాజ్. లక్ష్మీగూడలో రెవరెండ్ జాన్ వెస్లీ బాబుల్ రెడ్డినగర్ లో రెవరెండ్ డి.అనంద్ పాల్ మదుబన్ కాలనీలో రెవరెండ్ కె.విజయకుమార్ ఉదంగడ్డలో సిస్టర్ పద్మ, పాస్టర్ కొర్నేలీ అద్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# క్రిస్మస్ పండగను మతసామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలి




రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగరశాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మందమర్రి,డిసెంబర్25(సూర్యరేఖ)**క్రిస్మస్ పండుగను ప్రజలందరూ మతసామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగరశాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని సోమగూడెంలో గల కల్వరి చర్చ్ లో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందరరేగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజలు ప్రతి పండుగను ఐత సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని,ఈ నేపథ్యంలో క్రిస్మస్ పండుగకు హాజరు కావడం సంతోషంగా ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సహాయం చేయాలని,వారికి చేయూత అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలని, ప్రజా సేవ చేయడం అద ృష్టంగా భావించాలని తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులైన నిరుపేదలకు అందే విధంగా అధికార యంత్రాంగం ,ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ,త్యాగానికి ప్రతీక అని,ప్రతి చర్చ్ కు పెయింటింగ్,విద్యుత్ దీపాలంకరణ కొరకు 30వేల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సెలక్టర్లు తప్పు చేశారు.. గిల్ స్థానంలో అతడే సరైనోడు'

టీ20 వరల్డ్‌కప్-2026కు ఎంపిక చేసిన భారత జట్టులో వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కకపోవడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. బీసీసీఐ సెలక్షన్ కమిటీ అనుహ్యంగా గిల్ స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌ను జట్టులోకి తీసుకుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025లో అద్భుతమైన ప్రదర్శన కనబరచడంతో కిషన్ రెండేళ్ల తర్వాత జాతీయ జట్టులోకి వచ్చాడు. అయితే సడన్‌గా కిషన్‌ను వరల్డ్‌కప్ జట్టులోకి తీసుకోవడాన్ని చాలా మంది మాజీలు తప్పుబడుతున్నారు. ఈ జాబితాలోకి బీసీసీఐ మాజీ చీఫ్ సెలక్టర్ దిలీప్ వెంగ్‌సర్కార్ చేరాడు. గిల్ స్థానంలో ఓపెనర్ యశస్వి జైశ్వాల్‌ను ఎంపిక చేసి ఉండాల్సిందని వెంగ్‌సర్కార్ అభిప్రాయపడ్డారు. కాగా సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిల రిటైర్మెంట్ తర్వాత టీ20ల్లో జైశ్వాల్‌కు ఓపెనర్‌గా చోటు దక్కుతుందని అంతా భావించారు. కానీ అతడిని పూర్తిగా జట్టు నుంచే తప్పించారు. గౌతమ్ గంభీర్ హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టాక టీ20ల్లో భారత జట్టు ఓపెనింగ్ జోడీ సంజూ శాంసన్-అభిషేక్ శర్మలకు అవకాశం దక్కింది. ఆ తర్వాత గిల్ తిరిగి జట్టులోకి రావడంతో శాంసన్ బెంచ్‌కే పరిమితమవ్వాల్సి వచ్చింది. అయితే తన పునరాగమనంలో



గిల్ విఫలం కావడంతో సెలక్టర్లు వేటు వేశారు.మళ్లీ అభిషేక్-సంజూనే భారత ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తున్నారు. అయితే జైశ్వాల్‌కు కూడా ఓపెనర్‌గా మంచి రికార్డు ఉంది. ఐపీఎల్‌తో పాటు టెస్టు క్రికెట్‌లో కూడా ఓపెనర్‌గా తన మార్క్ చూపించాడు. "టీ20 ప్రపంచకప్ టోర్నీకి సెలక్టర్లు అత్యుత్తమ జట్టును ఎంపిక చేశారు. కానీ ఈ జట్టులో యశస్వి జైశ్వాల్ లేకపోవడం తీవ్ర నిరాశపరిచింది. అతడు అన్ని ఫార్మాట్లలోనూ అద్భుతంగా రాణిస్తున్నాడు. అయినప్పటికి అతడిని జట్టులోకి తీసుకోకపోవడం చాలా దురదృష్టకరం. జైశూ టీ20 జట్టులోకి తిరిగి రావాలంటే ఇంకా ఏమి చేయాలో నాకు అర్థం కావట్లేదు. ఆటగాళ్ల ప్రస్తుత ఫామ్, ఫిట్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకుని వరల్డ్‌కప్ టోర్నీకి సెలక్టర్లు ఎంపిక చేశారు. గిల్ ఫామ్‌లో లేనందున పక్కన పెట్టడం సరైన నిర్ణయమే. ఈ విషయంలో నేను సెలక్షన్ కమిటీ నిర్ణయంతో ఏకీభవిస్తున్నాను. కానీ గిల్ స్థానంలో జైశ్వాల్‌కు అవకాశమిచ్చి ఉంటే బాగుండేది. అతడికి ఓపెనర్‌గా అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. మెరుపు ఆరం?భాలను అందించే సత్తా అతడికి ఉంది అని వెంగ్‌సర్కార్ పిటిఐతో పేర్కొన్నాడు. కాగా జైశ్వాల్ గత కొంత కాలంగా టెస్టు జట్టులో మాత్రం రెగ్యూలర్‌గా సభ్యునిగా కొనసాగుతున్నాడు. ఇటీవల సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌లో తన దక్కిన అవకాశాన్ని జైశ్వాల్ రెండు చేతులా అందిపుచ్చు కున్నాడు. గిల్ గైర్హజరీలో జట్టులోకి వచ్చిన జైశూ అద్భుత సెంచరీతో అదరగొట్టాడు.

## నడుస్తున్న కారు లోంచి రాకెట్ ఫైర్




**రాజేంద్రనగర్,డిసెంబర్25 (సూర్యరేఖ)**పీవీ నర్సింహ్మా రావు ఎక్స్ప్రెస్ వే పై బుధవారం రాత్రి కదులుతున్న టీజీ 11 ఏ9177 కారు లో నుంచి అకతాయిలు టపాకాయలు పేలుస్తు తోటి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగ చేశారు.రాకెట్ ఫైర్ చేశారు.తోటి ప్రయాణికులు కారులో రాకెట్ ఫైర్ చేస్తున్న యువకులు పయనిస్తున్న కారును వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.దీంతో స్పందించిన పోలీసు ఉన్నతాధికారులు కారు నెంబరు ఆధారంగా ఆ కారు యజమానిని గుర్తించి వారితో మాట్లాడారు.కారు మాదేనని కారు యజమాని ఒప్పుకున్నాడు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు కారు నడిపుతు రాకేట్ ఫైర్ చేసిన యువకులను అరెస్ట్ చేసి రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రామాయంపేటలో ఘనంగా క్రిస్మస్ పండగ వేడుకలు..



**రామాయంపేట,డిసెంబర్24(సూర్యరేఖ)**రామాయంపేట పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక ప్రెసిబిటర్ ఇన్‌చార్జ్ గురువులు రెవ.జి.సత్యానందం ఆధ్వర్యంలో దేవాలయంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆధ్యాత్మిక గీతాలతో క్రీస్తును ఆరాధించారు.అనంతరం గురువులు సత్యానందం ప్రసంగం చేస్తూ యేసుక్రీస్తు ఒక మతాన్ని స్థాపించడానికి రాలేదు.ఈ ప్రపంచంలో జీవిస్తున్న మానవాళి అందరి పాపములకు ప్రాయశ్చిత్తం కలగడానికి, చక్కటి బోధనలు చేయడానికి,సరైన మార్గాన్ని చూపించడానికి వచ్చిన గొప్ప మహానుభావుడు అయన అన్నారు.విశ్వవ్యాప్తంగా జరిగే ఈ చారిత్రక ఆత్మీయ పండగ ప్రజలందరూ మంచి మార్గంలో నడవాలని చెడు మార్గంలో నడిచేవారు సరైన మార్గంలో నడిచినప్పుడే నిజమైన క్రిస్మస్ అనే సత్యాన్ని మర్చిపోవదని అన్నారు.ప్రేమ త్యాగం వంటి మహోన్నత విలువలను ప్రపంచానికి అందించడానికి వచ్చిన మార్గదర్శకుడు యేసుక్రీస్తు ప్రభువని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక సిఎస్ఐ సంఘ నాయకులు వివిధ గ్రామాల విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కేవల్ కిషన్ జాతరను విజయవంతం చేయాలి..




**రామాయంపేట, డిసెంబర్24 (సూర్యరేఖ)** చేగుంట మండలం పోలంపల్లి గ్రామ శివారులో నేడు 26న జరిగే కామ్రేడ్ కేవల్ కిషన్ జాతర ఉత్సవాలను జిల్లా ముదిరాజ్ ప్రజలు విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టి అక్షయ్ కుమార్,ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మానెగళ్ల రామకృష్ణయ్య,లు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ జాతర ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ హాజరవుతున్నారని తెలిపారు.ముదిరాజ్ సమాజానికి ప్రేరణాత్మక నాయకుడైన కామ్రేడ్ కేవల్ కిషన్ జయంతి వేళ ఈ జాతర ఉత్సవాలు గ్రామీణ ప్రజల అభివృద్ధి,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేస్తుందని తెలిపారు.ఇట్టి జాతర ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ నాయకులు ప్రజలు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# కుస్తీలు,క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుంది





**సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి 7వ కుస్తీ పోటీలు ప్రారంభం..**

**రాజేంద్రనగర్,డిసెంబర్25(సూర్యరేఖ)**కుస్తీలు,క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుందని, యువత క్రీడలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు.గురువారం అత్తాపూర్ లోని రాంభాగ్ క్రిడ మైదానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి 7వ కుస్తీ పోటీలను మల్లారెడ్డి ప్రారంభించారు.ఈ పోటీలు మూడు రోజులపాటు రాజు పైల్వాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కుస్తీ దంగల్ హోరా హోరీగా సాగాయి.చుట్టు పక్కల ప్రాంతాలతోపాటు నార్సింగి, బేగం బజార్,వరంగల్, ఓల్డ్ సిటీ తదితర ప్రాంతాల నుంచి మల్లయోధులు తరలివచ్చి,కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పోటేల్ శ్రీనివాస్ యాదవ్,గొరిగే రాజు, సత్యనారాయణ ముదిరాజ్ భాస్కర్ గౌడ్ సాబద విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు అనుచరులే చెక్ డ్యామ్‌ని పేల్చివేసినట్టు అనుమానంగా ఉంది

**కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లే ఉద్దేశంతోనే ఆరోపణలు**

**దుద్దిల్ల సోదరుల గురించి మాట్లాడితే చూస్తూ ఊరుకోము**

**అభివృద్ధి చూసి ఓర్వలేక మతిభ్రమించి మాట్లాడుతున్న పుట్ట మధు**

**మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**మంథని :** కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లే ఉద్దేశంతోనే మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అనుచరులే సోమన్ పల్లి చెక్ డ్యామ్ ని పేల్చివేసినట్టు అనుమానంగా ఉందని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు.గురువారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు పై చేసినటువంటి వ్యాఖ్యల పై ఖండిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, సర్పంచ్ లు ఆర్ల నాగరాజు,గట్టు దామోదర్,జాడి రామస్వామి,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం లు నాయకులు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేని పుట్ట మధు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లాలనే అనే ఉద్దేశంతోనే దుద్దిల సోదరులపై ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. నిన్ను అరే ఓ పుట్ట మధు అనలేక కాదు నీతి, నిజాయితీ నేర్పించినటువంటి మా నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు కాబట్టి మేము నిన్ను ఏకవచంతో సంబోధించడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కమిషన్లకు కక్కుర్తిపడి ఇసుక మాఫియా నడిపించిన చరిత్ర నీది కాదా అని ధ్వజం ఎత్తారు. ఇసుక మొత్తం తీసి పునాది కడితేనే చెక్ డ్యాములు దృఢంగా ఉంటాయనే విషయం తెలియదా నీకు అది ముందు తెలుసుకో అన్నారు. నాణ్యతలేని చెక్ డ్యాంలు కట్టి ప్రభుత్వానికి వేలాది కోట్ల నష్టానికి గురి చేసిన గత ప్రభుత్వ పాలకులు మీరు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారా ఇకనైనా మారండి అని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు ఏనాడు చెక్ డ్యాం లను వ్యతిరేకించ లేదన్నారు.అశాస్త్రీయంగా, నీ కమిషన్ ల కోసం, నాణ్యతా లోపంతో, నీ అనుచరులు, నీ బినామీదారులు కట్టిన చెక్ డ్యాం లను మాత్రమే వ్యతిరేకించిందన్నారు. నీ పేరు భయటికి వస్తుందన్న భయంతోని నువ్వు మొరుగుతున్నావనే విషయం అందరికి అర్థం అయ్యిందన్నారు. నీ అనుచరులతో నువ్వు నాణ్యత లేకుండా కట్టినావ్ కనుకనే ఆ చెక్ డ్యాం కూలిపోయిందన్నారు. చెక్ డ్యాం లను శ్రీరాంసాగర్, ఏల్లంపల్లి ప్రాజెక్ట్ లతో పోల్చినప్పుడే నీ మెదడు మోకాల్లలో ఉన్నదని అర్థమయ్యిందన్నారు.70 ఏండ్లలో కాంగ్రెస్ కట్టించిన ఏ ఒక్క ప్రాజెక్టు కూలిపోలేదని, 10 ఏండ్ల మీపాలనలో మీరు కట్టిన ప్రాజెక్టులు, వంతెనలు చివరికి చెక్ డ్యాం లు కూడా కూలి పోతున్నాయని మంథని ప్రజలు అన్నీ చూస్తున్నారని అందుకే నీన్ను ఛీ కొడుతున్నారన్నారు. బలహీన వర్గాలను అంబేద్కర్ ను అడ్డంపెట్టుకుని బ్రతుకుతున్న నువ్వు బాబా సాహెబ్ ప్రశ్నించమన్నాడు గానీ నీలాగా భూతులు మాట్లాడమనలేదు,బాబా సాహెబ్ పోరాడమన్నాడు గాని నీలాగా బెదిరించ మనలేదు బాబా సాహెబ్ అణగారిన వర్గాల అభ్యున్నతిని కోరుకున్నాడు కానీ నీలాగా కోట్లకు పడగెత్తలేదని అన్నారు.5 ఏండ్ల అధికారానికే వందల ఎకరాలు, కోట్ల విలువైన రాజమందిరాలు కట్టుకున్న నువ్వు శ్రీధర్ బాబు ను అవినీతి పరుడని ఆరోపిస్తే బుద్ధి, జ్ఞానం ఉన్నవారెవ్వరూ నమ్మరని అన్నారు. మంథని సమాజం ఇవ్వాల నిన్ను చూసి సిగ్గుపడుతున్నదని పూలవనంలో గంజాయి మొక్కలాగా మేధావుల గడ్డలో నీ లాంటి వాళ్ళు పుట్టడం మా దురదృష్టం అన్నారు. మంథని చెక్ డ్యాం ఎస్టిమేషన్ డబుల్ చేసి కోటి రూపాయలు మింగింది నువ్వు కాదా నీ జేబులు నింపుకోవడం కోసం తప్ప మంథని చెక్ డ్యాం ఏ రైతుకు అన్నంపెట్టిందో చెప్పు అని ప్రశ్నించారు. ఐదు సార్లు ప్రజలు గుండెల్లో పెట్టుకున్న శ్రీధర్ బాబును తెలివి తక్కువ దద్దమ్మ అంటున్నావు మంథని ప్రజలకు ఏది పంది ఏది నంది అనే విషయం బాగా తెలుసు అన్నారు. అదృష్టవశత్తు గెలిచిన పుట్ట మధు ఒక్కసారి గెలిపించినందుకే ఎన్నోనిండు ప్రాణాలను తిసినావు ఇంకా సిగ్గులేకుండా ఏ ముఖంతో ప్రజలను ప్రశ్నిస్తున్నవన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పోలు శివ,మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ బుడద శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్, సర్పంచులు కన్నూరి రాజబాబు,భూగోండ స్వరూప రవి,తోట పోచయ్య,మెరుగు సురేష్,గుమ్మడి సమ్మయ్య,మాజీ ఎంపీపీ కొండ శంకర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్ మాజీ ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు

ప్రపంచవ్యాప్తంగా మనుషులు ప్రేమ ఆప్యాయతతో జీవించాలి యాంకర్...మధిర నియోజకవర్గంలోని బయ్యారం చర్చిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ..చారిత్రాత్మకమైన బయ్యారం చర్చి నిర్మించుకొని 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్చ్ కు చేరుకున్న సోదర సోదరీమణులందరికీ, స్నేహితులకు, రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బయ్యారం చర్చ్ కు రావడం ఫాదర్ తో ప్రార్థనలు చేయించుకొని కేవలం మధిర నియోజకవర్గంలోని కుటుంబాలకే కాకుండా రాష్ట్రం మరియు దేశంలోని అన్ని కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రధానంగా మానవ మనుగడకు ప్రపంచవ్యాప్తంగా సహజీవనంతో జీవించేలా తద్వారా మానవ మనుగడకు మనం అంతా ప్రేమతో ఆప్యాయతో బతికేలా ఉండాలని ప్రతి సంవత్సరం ఈ చర్చి నుంచి ప్రభువును ప్రార్థిస్తున్నానన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ప్రభువు ఆశీర్వాదాలు ఉండాలని మంచి జరగాలని, కుటుంబాలు బాగా ఎదిగి పిల్లలు మంచిగా చదువుకొని ఎదగాలని ఫాదర్ తో ప్రార్థన చేయించుకుని ఇక్కడి నుంచి బయలుదేరుతానన్నారు. కేవలం ప్రార్థనలు చేయించుకుని బయలుదేయటమే కాదు ప్రభువు ఏ సందేశాన్ని అయితే మానవాళికి అందించారూ ఇతరుల కోసం, వారి ఇబ్బందుల నుంచి బయటపడేయడం కోసం ఎలా జీవించాలో ప్రభువు జీవితం మనకు నేర్పిస్తుంది అన్నారు. ఒకరికి మరొకరు సహాయ సహకారాలతో జీవించేందుకు ప్రభువు ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రభువును ప్రార్థిస్తున్నాను అన్నారు. ప్రజలందరి యోగక్షేమాల కోసం ఈ అధికారం ఉపయోగపడే విధంగా మన ఆలోచనలు మనం మార్గం ఉండేటట్టుగా ప్రభువు మనల్ని నడిపించాలని ఆ ప్రభువును కోరుకుంటున్నానని తెలిపారు. ప్రభువు చూపించిన మార్గంలో పయనిస్తూ తోటి వారి కోసం పనిచేద్దామని మరోసారి ఎంతో



చారిత్రాత్మకమైన ఈ బయ్యారం చర్చి నుంచి 125 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎంతో వైభవంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలుసుకొని ఆ వేడుకలు వైభవంగా జరగాలని ప్రపంచవ్యాప్తంగా శాంతి సందేశం వెళ్లేలా ఉత్సవా లు భారీగా ఉండాలని తాను కోరుకుంటున్నాను. బయ్యారం లో అభివృద్ధి కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం భగవం తుడు నిండుగా మనకు శక్తిని ఇవ్వాలని ఆయన శక్తితో వచ్చే అధికారం హోదాతో కూడా ప్రజా సంక్షేమ కోసం ఉపయోగ పడేట్టుగా మన ఆలోచనలు మన మార్గాన్ని నడిపించే విధంగా వారు ఆశీర్వదిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ రాబోయే రోజుల్లో మంచి జరగాలని ఈ క్రిస్మస్ సందర్భంగా విస్మస్ శుభాకాంక్షలు తో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందరికి తెలియజేస్తున్నానన్నారు.

## అయిదు తరాల అపురూప సమ్మేళనం

**ఒక్క వేదికపైకి చేరిన 200 మంది**

**కొంతం కిష్టయ్య కుటుంబ వారసులు ఆదర్శం**

**హైదరాబాద్:** ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయి విలువలు ప్రశ్నార్థకమవుతున్న ప్రస్తుతతరుణంలో ఇదొక అపురూప సన్నివేశం. ఒకే కుటుంబానికి చెందిన దాదాపు 200 మంది ఒక వేదికపై కలుసుకుని ఆనందానుభూతిని పొందిన సందర్భమిది. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన కొంతం కిష్టయ్య, అమ్మాయి దంపతుల వారసులు గురువారం హైదరాబాద్ కొండాపూర్ లోని అపర్ణా సెరేన్ కమ్యూనిటీ లో కలుసుకున్నారు. 80 ఏళ్ల వృద్ధులు మొదలుకొని ఆరు నెలల శిశువుల వరకు అయిదు తరాల వారు ఇందులో పాలు పంచుకున్నారు. సామాన్య నేపథ్యం నుంచి మొదలైన ఒక కుటుంబం, కేవలం చదువునే ఆయుధంగా మలుచుకుని ఐదు తరాల సంబరాన్ని జరుపుకోవడం అందరినీ ఆకట్టుకుంటోంది. ఒకప్పుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న ఈ కుటుంబం, నేడు సమాజంలో పదిమందిని నడిపించే నాయకత్వ స్థానాలకు ఎదగడం విశేషం.ఈ అపురూప కలయికలో నాటి కష్టాలను తలుచుకుంటూ, నేటి విజయాలను చూసి ఆ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ మూలాలను మరువకుండా, విద్య ద్వారా తలరాతను మార్చుకోవచ్చని నిరూపించిన ఈ ఐదు తరాల ప్రయాణం నేటి సమాజానికి ఒక గొప్ప స్ఫూర్తి. పెద్దల ఆశీస్సులు, పిల్లల ప్రగతి కలగలిసిన ఈ వేడుక ఒక అద్భుత దృశ్యంగా నిలిచింది.ఈ సందర్భంగా కుటుంబ వృక్షాన్ని చిత్రరూపకంగా ప్రదర్శించారు.తర్వాత ప్రతి కుటుంబానికి చెందిన వారు పరిచయం చేసుకున్నారు. ఆటపాటలు, చిన్నారుల కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మంథని ఫ్యామిలీ గ్రూప్ వాట్సాప్ బృందం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసి విజయవంతం చేసింది. రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి అనేక వ్యయ ప్రయాసలకోర్చి, చలిని కూడా లెక్క చేయకుండా అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. కుటుంబ పెద్దల విలువలు, సభ్యులందరి ఫొటోలు, పరిచయాలతో ప్రత్యేక పుస్తకాన్ని ప్రచురించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. విదేశాల్లో ఉంటున్న కుటుంబ సభ్యులు ఆన్లైన్ లో పాల్గొన్నారు. ఇలాంటి వేడుకలు ప్రస్తుతం అత్యంత అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

## క్యాట్‌లో నాన్ ఇంజనీరింగ్ విద్యార్థులే టాప్

**హైదరాబాద్ :** దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్ఠాత్మక ఐఐఎంలు, మేనేజ్‌మెంట్ సంస్థల్లో ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన కామన్ అడ్మిషన్ టెస్టు (క్యాట్) 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. క్యాట్ ఫలితాల్లో మొత్తం 12 మంది 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. అయితే ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్కరు కూడా వంద శాతం స్కోర్ సాధించ లేకపోవడం గమనార్హం. గత ఏడాది 100 పర్సంటైల్ స్కోర్ పొందిన 14 మందిలో తెలంగాణ విద్యార్థులు ఇద్దరు, ఏపీ అభ్యర్థి ఒకరు చోటు దక్కించుకున్నారు. 100 పర్సంటైల్ సాధించిన 12 మందిలో ఇద్దరు అమ్మాయిలున్నారు. అలాగే ఈ 12 మందిలో ఏకంగా 9 మంది ఇంజనీరింగ్ బ్యాక్‌గ్రౌండ్ లేనివారే కావడం విశేషం. టాపర్లలో ముగ్గురు మాత్రమే ఇంజినీరింగ్ అభ్యర్థులు ఉన్నారు. గతానికి భిన్నంగా ఈసారి నాన్ ఇంజినీరింగ్ అభ్యర్థులు ఎక్కువ మంది టాపర్లుగా నిలవడం విశేషం. ఆ తర్వాత ర్యాంకుల్లో అంటే 99.99 పర్సంటైల్ సాధించిన వారు 26 మంది ఉన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కరు మాత్రమే ర్యాంకు సాధించారు.కాగా ఈ ఏడాది నవంబరు 30వ తేదీన క్యాట్ 2025 పరీక్ష దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిదే. ఈ పరీక్ష ఫలితాలను ఐఐఎం కోజికోడ్ తాజాగా విడుదల చేసింది. మొత్తం 2.95 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. ఇందులో 2.58 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 97 వేల మంది అమ్మాయిలు, 1.61 లక్షల మంది అబ్బాయిలు ఉన్నారు. టాపర్ల పేర్లను త్వరలోనే వెల్లడించనున్నారు. క్యాట్ స్కోర్ ఆధారంగా ఆయా ఐఐఎంలు ఇంటర్వ్యూ నిర్వహించి సీట్లు కేటాయిస్తాయి. 96 ఆపై పర్సంటైల్ వచ్చిన వారికి ఓపెన్ కేటగిరీలో అంటే రిజర్వేషన్ లేకున్నా ఐఐఎంల్లో సీటు కేటాయించనున్నారు. రిజర్వేషన్ ఉన్న వారికి 90కిపైగా పర్సంటైల్ దక్కినవారికే సీట్లు కేటాయించనున్నారు. మొత్తం 22 ఐఐఎంలతో పాటు దేశ వ్యాప్తంగా 93 ఇతర విద్యా సంస్థలు క్యాట్ స్కోర్ ఆధారంగా సీట్లను కేటాయిస్తాయి

## కేసీఆర్ వల్లే నీటి కష్టాలు

**హైదరాబాద్ :** కృష్ణా జలాల విషయంలో చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు కేసీఆర్ ద్రోహం చేశారని బండి సంజయ్ ఆరోపించారు. ఆయన నుంచి ముడుపులు అందుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్‌కు సానుభూతి రావాలని చెప్పి భూతులు తిడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష బాగాలేదని అంటున్నారు. మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌లో మాట్లాడిన బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. కోస్గీ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ తెలంగాణలో దుమరాన్ని రేపుతున్నాయి. ఆయన కేసీఆర్, కేసీఆర్ కుటుంబంపై వాడిన భాష అభ్యంతరకరంగా ఉందని అన్ని పార్టీల నేతలు కామెంట్స్ చేస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ నేతలు తీవ్రంగా తప్పుపడుతున్నారు. బండి సంజయ్ మాట్లాడుత... రేవంత్ రెడ్డి భాష సరిగా లేదని అన్నారు. గతంలో కేసీఆర్ కూడా ఇలాంటి భాష మాట్లాడి వ్యతిరేకత తెచ్చుకున్నారని అన్నారు. అప్పట్లో కూడా ఆయన భాషపై తాను అభ్యంతరం వ్యక్తం చేశానని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా భాషను సరి చేసుకోవాలని సూచించారు. కృష్ణా జలాలపై మాట్లాడే అర్హత కేసీఆర్‌కు లేదన్నారు బండి సంజయ్. తెలంగాణకు కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందని కేసీఆర్ వల్లే అన్నారు. చంద్రబాబుతో కలిసి తీరని ద్రోహం చేశారని అన్నారు. 570 టీఎంసీలు రావాల్సి ఉంటే 299 టీఎంసీలకే అంగీకరించి గొంతుకోశారని అన్నారు. దీని కోసం చంద్రబాబు నుంచి ముడుపు తీసుకున్నారని మండిపడ్డారు. ఇప్పుడు మరోసారి ప్రజలను మోసం చేయడానికి కృష్ణా జలాలను ఎంచుకున్నారని ఆరోపించారు.తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతుందని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. దీంతో నేతలంతా తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. పడిపోతున్న తన పార్టీని, బీఆర్‌ఎస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డి బూతులు తిడుతున్నారని అన్నారు. దీని వల్ల కేసీఆర్‌కు సానుభూతి వస్తుందని అన్నారు. అందుకే రెండు పార్టీలు కుమ్మక్కై ఇలాంటి నాటకాలు ఆడుతున్నాయని అన్నారు.

## మీపార్టీని బొంద పెడతాం

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి అహంకారంతో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోస్గిలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని అన్నారు. నీటి ద్రోహంపై సమాధానం చెప్పలేక ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు.నదీ జలాల హక్కులను కాపాడటం చేతకాని అసమర్థుడు అహంకారంతో మాట్లాడుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి సొంత జిల్లానే మోసం చేస్తున్నాడని ఆరోపించారు. అది చాలదన్నట్లుగా కేసీఆర్‌పై ఏది పడితే అది మాట్లాడుతున్నారని అన్నారు. సభ్యత, సంస్కారం లేని నీచమైన రేవంత్ రెడ్డి ప్రవర్తనను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు.ప్రజలు ఛీకొడుతున్నా ఇంకా మారవా అని ఎద్దేవా చేశారు. శాసనసభతో పాటు జనసభలోనూ కాంగ్రెస్ పార్టీ జలద్రోహాన్ని ఎండగడతామని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో వందేళ్ల వరకు కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సందర్భం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** సిద్దిపేట పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గోన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు. ప్రతి ఏడాది ఆనవాయితీగా క్రిస్మస్ వేడుకల్లో ఇక్కడ పాల్గొంటునాను. ఈ పవిత్ర మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది క్రిస్టియన్ లు ఈ పండగ జరుపుకుంటున్నారు. ఏసు ప్రభువు ఎంతో మంచి సందేశాన్ని ప్రపంచానికి అందించారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు.. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా ఉండాలి కెసిఆర్ గత ప్రభుత్వంలో క్రిస్మస్ సందర్భంగా రెండు రోజుల పాటు సెలవులు ఇచ్చారు. కెసిఆర్ అన్ని మతాలను గౌరవించారు. క్రిస్మస్ కిట్టు, బతుకమ్మ చీరెలు, రంజాన్ తోఫా ను కెసిఆర్ అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్ కిట్టు అందించడం లేదు, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

# పేద ప్రజలకు వైద్యం అందించడమే మీనా హాస్పిటల్ ధ్యేయం

ప్రజల ఆరోగ్యం కోసమే ఉచితమెగా వైద్య శిబిరం..
మీనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 60 రోజుల ఉచిత మెగా హెల్త్ క్యాంప్..
సద్వినియోగం చేసుకోవాలి..
జనరల్ మెడిసిన్ డాక్టర్ మహమ్మద్ జావాద్,పల్మోనాలజీ డాక్టర్ ఫహద్ అబ్దుల్లా,లు






**రాజేంద్రనగర్,డిసెంబర్25(సూర్యరేఖ)** అత్తాపూర్ లోని మీనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని జనరల్ మెడిసిన్ డాక్టర్ మహమ్మద్ జావాద్ పల్మోనాలజీ డాక్టర్ ఫహద్ అబ్దుల్లా,జనరల్ సర్జరీ డాక్టర్ మోహమ్మద్ నకి జైన్,లు అన్నారు. అన్ని ప్రధాన విభాగాలలో ఉచిత సంప్రదింపులు సరసమైన వైద్య సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఈ చొరవ సమాజానికి సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందిస్తుందన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరం ఈనెల 25వ తేదీ నుంచి 2026 ఫిబ్రవరి 20వ తేదీ వరకు 60 రోజులు ఉచిత మెగా హెల్త్ క్యాంపు కొనసాగుతుందని తెలిపారు.ప్రజలు వివిధ రకలైన వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఉచితంగా ప్రతి ఒక్కరికి బీపీ,షుగర్,ఈసీజీ, గుండె సబంధిత పరీక్షలు,లెన్స్ అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందజేశామని చెప్పారు. అవసరమైన అన్ని పరీక్షలు ఉచితంగా చేస్తామని వివరించారు. వైద్యశిబిరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక పరీక్షలు రోగులకు అందు బాటులోకి తెస్తున్నట్టు చెప్పారు.ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సకాలంలో రోగాన్ని గుర్తించడం వల్ల సకాంలో వైద్యసేవలు పొందవచ్చన్నారు. గుర్తించం ఆలస్య మైతే రోగ తీవ్రత పెరుగుతందని తద్వారా చికిత్స పొందడం ఇబ్బంది అవుతుందన్నారు. మారుతు న్న వాతవరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు ముందస్తూ ఆరోగ్య పరీక్షలు చేసుకుని ఆరోగ్యవంతులుగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ మహమ్మద్ జావాద్,పల్మోనాలజీ డాక్టర్ ఫహద్ అబ్దుల్లా,జనరల్ సర్జరీ డాక్టర్ మోహమ్మద్ నకి జైన్,ప్రసూతి గైనకాలజీ డాక్టర్ సోహెబా షకూర్,నేత్ర వైద్యుడు డాక్టర్ హిదయతుల్లా ఖాన్,ఆర్థోపెడిక్స్ డాక్టర్ ఉజైర్ మసూద్,నేత్ర వైద్యుడు డాక్టర్ అజ్మత్,డెర్మటాలజీ డాక్టర్ మహమ్మద్ ఒమర్ ఫరూక్,నెఫ్రాలజీ డయాలసిస్ మార్పిడి సంరక్షణ డాక్టర్ షబానా నజ్నీన్ డెంటస్ట్రీ డాక్టర్ మహమ్మద్ నవాజ్, డాక్టర్ సునీత డాక్టర్ మమత,లు పాల్గొన్నారు. అంతేకాకుండా ఫార్మసీపై 10శాతం తగ్గింపు, అల్ట్రాసౌండ్ పై 20శాతం తగ్గింపు కళ్ళద్దాలపై 25 శాతం తగ్గింపు,శస్త్రచికిత్సలపై 20 శాతం తగ్గింపు, నెల రోజుల పాటు జరిగే ఈ ఆరోగ్య శిబిరం రోగులకు ఒకే చోట అధికనాణ్యత అందుబాటు లో ఉన్న సరసమైన ఆరోగ్య సంరక్షణ లభించేలా చూసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం 040-35262700, 7396084445, సంప్రదించాలన్నారు.

## పందెం కోళ్లకు వేలంపాట..

వేలంపాటలో పోటీపడిన న్యాయవాదులు..
మొయినాబాద్ ముర్తుజగూడలో పట్టుబడ్డ పందెం కోళ్లు..
కోర్టు వేలం పాటలో 13 పందెం కోళ్లకు రూ.89,750 ఆదాయం..



**రాజేంద్రనగర్,డిసెంబర్25(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లి కోర్టు మరోసారి వేదికగా నిలిచింది.ఈ వేలం కోర్టు సాక్షిగా జరగడమే ఇక్కడ విశేషం.!నెల రోజుల క్రితం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి ముర్తుజగూడలో గుట్టుగా కోడి పందేలు నిర్వహిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు..దాడులు నిర్వహించి19 పందెం కోళ్లు, 10మందిని అదుపులోకి తీసుకున్నారు.అప్పటి నుంచి వారి సంరక్షణలో ఉన్న పందెం కోళ్లలో 6 మృత్యువాతపడ్డాయి.మిగిలిన13 పందెం కోళ్లను రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపర్చగా..వేలం వేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.న్యాయమూర్తి వేలం పాట వేయగా .89,750 ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది.ఎంతో ఆసక్తికరంగా జరిగిన ఈ వేలం పాటలో స్థానిక న్యాయవాదులు పాల్గొని..వాటిని దక్కించుకున్నారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో స్వాధీనం చేసుకున్న పందెం కోళ్లను కూడా రాజేంద్రనగర్ కోర్టు ప్రాంగణంలోనే వేలం వేసినట్లు మొయినాబాద్ ఇన్స్పెక్టర్ వివరించారు.

## అయ్యప్పస్వామి పూజలో బిజెవైయం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ స్వామి.



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్25(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ అనుబంధ బిజెవైయం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ స్వామి రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయ్యప్ప సాములు,అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీఅయ్యప్ప స్వామి సేవలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి కృపకు పాత్రులైనారు.ఈ రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి పడిపూజలో కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్,బిజెపి ఓబీసీ మోర్చారాష్ట్ర కార్యాలయ సహకార దర్శి ప్రభుపూజారి,భాను ప్రకాష్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# తెలంగాణ రైతు తలసరి ఆదాయం పెంపే ధ్యేయంగా కార్యక్రమాలు





రాష్ట్ర వ్యవసాయ,సహకారశాఖ కార్యదర్శి
కె.సురేంద్రమోహన్

**సిద్ధిపేటజిల్లా,డిసెంబర్25(సూర్యరేఖ)**2047నాటికి తెలంగాణ రైతు తలసరి ఆదాయం సంవత్సరానికి రూ.12,53,733కు పెరిగేలా ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,సహకారశాఖ కార్యదర్శి కె.సురేంద్రమోహన్,ఐఏఎస్ అన్నారు. ఈ మేరకు పండ్లు,కూరగాయలు సుగంధద్రవ్యాలు తృణ ధాన్యాలు,అపరాల సాగు విస్తీర్ణం భారీగా పెరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.సిద్దిపేట జిల్లా ములుగు ప్రధాన కేంద్రంగా ఉన్న శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని ఆయన సందర్శించి అనంతరం మాట్లాడారు.వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డితో కలిసి నిర్వహించిన సమావేశంలో కూరగాయల సాగును భారీగా ప్రోత్సహించేందుకు రైతుల నుంచి నేరుగా కూరగాయలు తీసుకునేందుకు కలెక్షన్ సెంటర్లు, అలాగే మార్కెటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ భారీగా పెంచుతామని సురేంద్రమోహన్ తెలిపారు.పండ్లు ఇప్పుడున్న నాలుగున్నర లక్షల ఎకరాల నుంచి 12 లక్షల ఎకరాలకు,కూరగాయలు10 లక్షల ఎకరాలు, అలాగే సుగంధద్రవ్య పంటల సాగు 6లక్షల ఎకరాలకు విస్తరించేలా ప్రణాళికలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రధానంగా సాగుతున్న మామిడి ఇతర పండ్ల ఎగుమతులు పెంచేందుకు వేపర్ హీట్ ట్రీట్మెంట్,ఇర్రేడియేషన్ ట్రీట్మెంట్ సెంటర్లు,ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు దగ్గరలో ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.అలాగే పెరుగుతున్న వినియోగం నేపథ్యంలో 10లక్షల ఎకరాల మేర తృణధాన్యాలు మరో ఏడు లక్షల ఎకరాల అపరాల పంటలు సాగు విస్తీర్ణం కూడా అవసరమని తెలిపారు.2025 నాటికి 2.7 లక్షల ఎకరాల్లో ఉన్న పామాయిల్ విస్తీర్ణాన్ని12 లక్షల విస్తీర్ణానికి చేరుకోవాలని అలాగే పట్టు పరిశ్రమలో ఇప్పటిదానికంటే ఐదు రెట్లు మల్బరీ ఉత్పత్తి, ఎనిమిది రెట్లు టస్సర్ సిల్క్ ఉత్పత్తి టార్గెట్గా పెట్టుకున్నట్లు తెలిపారు. వీటికి మద్దతుగా మైక్రో ఇరిగేషన్ను 40లక్షల ఎకరాలకు,హెక్టార్కు9కిలో వాట్స్ చొప్పున ఫామ్ పవర్ సామర్థ్యం పెంచేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అలాగే 50 లక్షల టన్నుల కోల్డ్ చైన్ సామర్థ్యం,అదనంగా 50 లక్షల మెట్రిక్ టన్నుల వేర్హౌసింగ్ కెపాసిటీతో సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ ఐఏఎస్ తెలిపారు. విశ్వవిద్యాలయంలో సెంట్రల్ ఇన్స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ,స్మార్ట్ క్లాస్ రూమ్స్,ఆర్ ఎఫ్ఐడి ఆధారిత లైబ్రరీ ఫెసిలిటీస్ రైతుల కోసం ఏర్పాటు చేసిన యూనివర్సిటీ నర్సరీ,విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ డైనింగ్ హాల్ను సెక్రెటరీ సందర్శించారు.పి జి,పిహెచ్ డి విద్యార్థుల పరిశోధన క్షేత్రాలని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులకు మేలు చేసే పరిశోధనల పై దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా ఉద్యాన విశ్వవిద్యాలయం తెలంగాణ ఉద్యానరంగాన్ని పెంపొందించేందుకు తయారుచేసిన పర్స్పెక్టివ్ ప్లాను,అందులోని అంశాలను వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి,వ్యవసాయ కార్యదర్శి సురేంద్రమోహన్ కు వివరించారు.ప్రతి 50 కిలోమీటర్లకు ఒక లోకల్ మార్కెట్ ఏర్పాటు చేస్తే కూరగాయ సాగు విస్తీర్ణం పెరుగుతుందన్నారు. అంటుకట్టిన కూరగాయల మొక్కలను అలాగే పందిరి కూరగాయల సాగును భారీగా ప్రోత్సహించేందుకు ప్రణాళికలు వివరించారు. ఉద్యానరంగంలో పెట్టే ప్రతి ఒక్కరూపాయి పెట్టుబడికి నాలుగు రూపాయలు లాభం వస్తుందని, అందుకు కావాల్సిన ప్రణాళికలను డాక్టర్ రాజిరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఆయిల్ ఫెడ్ ఓఎస్డి డాక్టర్ కిరణ్ కుమార్,వర్సిటీ కన్సల్టెంట్ డాక్టర్ కె. వీరాంజనేయులు,టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ సునందిని,కూరగాయల పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ డి.అనితకుమారి ప్రొఫెసర్ పిడిగం సైదయ్య, ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ సరోజినీ,సిద్దిపేట జిల్లా ఉద్యాన అధికారి సువర్ణ,జెడిఏ డాక్టర్ శ్రీధర్, శాస్త్రవేత్తలు విద్యార్థులు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్,కలెక్టర్ కుమార్ దీపక్





**చెన్నూర్,డిసెంబర్ 25(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పేద,వెనుకబడిన వర్గాల యువతుల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి కలెక్టర్ కుమార్ దీపక్,లు ముఖ్యఅతిథిలుగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేద కుటుంబాలపై వివాహ భారం తగ్గించడమే ఈ పథకం ముఖ్యఉద్దేశమని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలు మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రైవేటు స్కూల్ బస్సు బోల్తా.. పలువురు విద్యార్థులకు గాయాలు




**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్25 (సూర్యరేఖ)** మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది.పలువురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.నారాయణపేట జిల్లా మరికల్ లోని మణికంఠ జూనియర్ కాలేజీకి చెందిన 40 మంది రిషి పాఠశాల బస్సులో విహారయాత్రకు వెళుతుండగా వెనుక నుంచి ఓ వాహనం ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళ్లేందుకు కాలేజీకి చెందిన బస్సులో ప్రయాణిస్తున్నారు.ఈ క్రమంలో బాలానగర్ వద్ద హైదరాబాద్-బెంగళూరు హైవేపై ప్రమాదవశాత్తు బోల్తాపడింది.ఈ ప్రమాదంలో విద్యార్థులకు స్వల్పగాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.త్రుటిలో పెనుప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# రామంతపూర్ చర్చికాలనీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,డిసెంబర్25(సూర్యరేఖ)** రామాంతపూర్ చర్చికాలనీలో లుద్ మాత చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా మందముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,లు పాల్గొన్నారు.చర్చికాలనీ సభ్యులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...అందరికి ముందుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.శత్రువుల పట్ల క్షమాగుణం కలిగి ఉండాలని,యేసుక్రీస్తు సందేశం



ఇచ్చారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంద్, జానీ సుధాకర్ సతీష్ డేవిడ్ రత్నరెడ్డి లక్ష్మా రెడ్డి,ప్రవీణ్ కుమార్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్ ఉపేందర్ రెడ్డి,సందీప్,భాస్కర్,భాస్కర్,



వినయ్ కిరణ్ రాజు,రమ్మన,ఆరోగ్యమ్మ, సుమలత బాబురావు శ్రీనివాస్ ఇన్నాశమ్మ,మేరీ, లూద్ రెడ్డి, రోజీ మేరీ,జయశీలం,జోసెఫ్,పెద్ద ఎత్తున క్రిస్టియన్ సహోదరులు డివిజన్‌నాయకులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి శతాబ్ది జయంతి వేడుకలు



**ఉప్పల్,డిసెంబర్25(సూర్యరేఖ)**రామంతపూర్ డివిజన్ లో భారత మాజీ ప్రధానమంత్రి,పద్మ విభూషణ్,భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్,రేవు నరసింహ కురుమ,తాళ్ల బాలకృష్ణగౌడ్,వల్లపు జగన్ యాదవ్,వెంపటి శ్రీనివాస్,కొంపల్లి ఉపేందర్,శాగా రవి,దర్శనాల సుధాకర్ పలుగుల అంజయ్య పటేల్,వి.సురేష్, ఉపేందర్ యాదవ్ దయాకర్ రెడ్డి,తమ్మలి రవి, మల్లేష్ యాదవ్,బొడ్డుపల్లి ఆనంద్,బీరప్ప వెంపటి రామ్ రాజ్,సురేష్,మురళి మరియు మహిళా నాయకురాలు సువర్ణ షిండే, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## క్యాస్ట్రోల్‌లో 65% వాటా విక్రయం

లూబ్రికెంట్లు తయారు చేసే క్యాస్ట్రోల్ ఇండియా మాతృసంస్థ, బ్రిటన్‌కు చెందిన క్యాస్ట్రోల్‌లో 65% వాటా విక్రయించడానికి బ్రిటన్ ఇంధన సంస్థ బీపీ అంగీకరించింది.అంతర్జాతీయ ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ స్టోన్‌పీక్‌కు ఈ వాటా విక్రయిస్తామని తెలిపింది. క్యాస్ట్రోల్ కంపెనీ విలువను 10.10 బిలియన్ డాలర్లు (సుమారు రూ.90,900 కోట్లు)గా పరిగణించి ఈ లావాదేవీ నిర్వహించనున్నారు. ఈ విక్రయంతో బీపీకి 6 బి. డాలర్ల (రూ.54,000 కోట్ల) వరకు వస్తాయి. 2026 చివరికల్లా ఒప్పందం పూర్తవుతుందని బీపీ భావిస్తోంది. క్యాస్ట్రోల్‌కు చెందిన మైనారిటీ వాటాలు (1.8 బి. డాలర్లు) కూడా ఈ లావాదేవీలో భాగమే. ఇందులో ఎక్కువ భాగం క్యాస్ట్రోల్ ఇండియా నుంచి వస్తుండడం గమనార్హం. సెప్టెంబరు త్రైమాసికం చివరకు క్యాస్ట్రోల్‌కు క్యాస్ట్రోల్ ఇండియాలో 51% వాటా ఉంది. ఈ లావాదేవీ తర్వాత స్టోన్‌పీక్‌కు 65%, బీపీకి 35% వాటాలతో కొత్త సంయుక్త సంస్థ ఏర్పాటు కానుంది.

## అటల్ బిహారీ వాజ్ పేయి125 అడుగుల కాస్య విగ్రహం నగరం నడిబొడ్డున ఏర్పాటు చెయ్యాలి

**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్25(సూర్యరేఖ)** పురానాపూల్ దర్వాజా సర్కిల్ ప్రాంతంలో మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ ఆధ్వరంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి 101వ జన్మదిన పురస్కరించుకొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జ్యోతిరావు పూలే రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ప్రభాకర్,అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు కే.ఎం. గురుచరణ్,రాష్ట్ర యువజన అధ్యక్షులు పుట్టపాక మహేందర్,లు పాల్గొని అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి అయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ...భారత మాజీ ప్రధాని భారతరత్నఅటల్ బిహారీ వాజ్ పేయి 125 అడుగుల కాస్యవిగ్రహం నగరం నడి బోడ్డున



ఏర్పాటు చేయాలని మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ్ రాజ్,మహాత్మ జ్యోతిరావు పూలే రాష్ట్ర యువసేన అధ్యక్షులు జి.నరేష్ కుమార్,సంతోష్,చిన్నతదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## మేరు కులస్తులు రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలి




**నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు కే.వెంకటేష్**

**ఉప్పల్,డిసెంబర్25(సూర్యరేఖ)** మేరు కులస్తులు రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మేరు సంఘం రాష్ట్ర నేత కె.వెంకటేష్ పిలుపునిచ్చారు.మేరు సంఘం ఉప్పల్ జోన్ -7అధ్యక్షులు కొత్తపల్లి రమేష్, మేరు సంఘం చిలుకానగర్ డివిజన్ అధ్యక్షుడు వెన్ను రమేష్,ల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం చిలుకానగర్ వినాయక టైలర్ దుకాణంలో నిర్వహించారు.కార్యక్రమానికి వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి సంఘం సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ...మేరు కులస్తులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని అన్నారు.మేరు కుట్టుపని చేసుకుని జీవిస్తున్న వారికి ప్రభుత్వం ఉచితంగా జుక్కి కుట్టు మిషన్లు అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని,అదేవిధంగా ప్రభుత్వం మేరు కులస్తులకు పింఛన్లు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నెలవెల్లి మహేందర్ ముదిరాజ్,మేరు సంఘం ఉప్పల్ జోన్ 7ఉపాధ్యక్షులు వి.ఉపేందర్ చిలుకానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నందగిరి రాజు ఆర్.వేణు,డి.వెంకటేష్,వి.రవి,ఓదెల లక్ష్మణ్ యం.కృష్ణ,పి.నారాయణ,ఆర్.అశోక్, సి.సంజయ్ కిశోర్ ఆర్.మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్షదీప్ జూనియర్,డిగ్రీ కళాశాల బాలికల క్రీడా పోటీలు..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్25(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని తాళ్లగడ్డ రాజలింగయ్య కబ్బడి స్టేడియంలో అక్షదీప్ కళాశాల డీన్ పి.సుజాత పర్యవేక్షణలో అక్షదీప్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల బాలికల స్పోర్ట్స్ మీట్ 2025,26లో క్రికెట్ పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అక్షదీప్ జూనియర్,డిగ్రీ కళాశాల డైరెక్టర్ ఎం.డి అక్రమ్ అలీ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ఎం.డి అక్రమ్ అలీ మాట్లాడుతూ..విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభా వంతులను వెలుగులోకి తీసికురావడమే లక్ష్యంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో అక్షదీప్ కళాశాల గుడిమల్కాపూర్ బ్రాంచి ప్రిన్సిపల్ జి.శ్రీనివాస్ రెడ్డి,జియాగూడ బ్రాంచి ప్రిన్సిపల్ శీతల్,పలువురు ప్రముఖులు,సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశీర్వాదంతో ఘనంగా సంతోష్ గురుస్వామి 25వ పడిపూజ..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్25(సూర్యరేఖ)** కార్వాన్,జైన మందిర్ సమీపంలో గల క్రాంతిభవన్ లో తమ తల్లిదండ్రుల ఆశీర్వాదంతో సంతోష్ గురుస్వామి 25వ అయ్యప్పస్వామి పడిపూజ స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం.పుష్య మాస శుద్ధ పంచమి గురువారం ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమాలను శ్రీభవానీశంకర్ పూజారి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.పూజా కార్యక్రమంలో అయ్యప్పస్వామికి పంచామృతా అభిషేకాలు,పసుపు కుంకుమ చందన అభిషేకాలతో పాటు అష్టోత్తరం,మహామంగళ హారతి చేపట్టారు.ఈ అయ్యప్పస్వామి మహాపడిపూజలో అయ్యప్ప సాములు,అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించి,శ్రీ అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులైనారు.

## బాధిత రాంబాబు కుటుంబానికి నిత్యవసర సరుకులు,ఆర్థిక సహాయం అందజేసిన గుడి మధుసూదన్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్25(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కుమ్మరి కుంటలో నివసిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్త రాంబాబు ఇంట్లో వాటర్ హీటర్ కారణంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఫ్రిజ్, వాషింగ్ మెషిన్ ల్యాప్‌టాప్ సహా ఇంట్లోని విలువైన సామాను పూర్తిగా కాలిపోయింది.ఈ అకస్మాత్తు ఘటనతో రాంబాబు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు తక్షణ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అలాగే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఫోన్ ద్వారా రాంబాబుని పరామర్శించి,త్వరలోనే స్వయంగా వారి ఇంటికి వచ్చి పరిస్థితిని పరిశీలిస్తానని, మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడి మరింత ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి, ముక్కాల రామకృష్ణ ముదిరాజ్,కొంపల్లి రాజకుమార్,శనిగరం తిరుమలేష్,సదానంద చారి, యాదగిరి,పోచయ్య,రేణుక,సురేష్,ప్రసాద్ చారి, పాల్గొన్నారు.



# అందరికీ ఇదే నా విజ్ఞప్తి'.. అనసూయ ఆసక్తికర ట్వీట్

టాలీవుడ్ నటి అనసూయ మరో పోస్ట్ చేసింది. ఇప్పటికే శివాజీ కామెంట్స్‌కు కౌంటరిచ్చిన అనసూయ తాజాగా ట్వీట్ చేసింది. ఇది కేవలం మహిళల గురించి మాత్రమే కాదని తెలిపింది. పాత తరాలు నేర్చుకున్నవి, అలవాటుపడ్డ ఆలోచనలు మనం తప్పనిసరిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొంది. కొంతమంది పురుషులు, మహిళలు కూడా నా వయసును ఉపయోగించి నన్ను తక్కువగా చూపించడానికి ప్రయత్నిస్తున్నారని వెల్లడించింది. అనసూయ తన ట్వీట్‌లో రాస్తూ..' కొంతమంది పురుషులు, మహిళలు కూడా.. నా వయసును ఉపయోగించి నన్ను తక్కువగా చూపించడానికి.. నన్ను చిన్నగా భావింపజేయడానికి ప్రయత్నిస్తున్నారు.. ఈ విధమైన ఆలోచన కలిగిన వారు ఎక్కువగా ప్రగతిశీల మహిళలను లక్ష్యంగా చేసుకుంటారు.. ఇది మహిళలపై నియంత్రణ కోల్పోతామన్న భయం వల్ల.. అలాగే బలహీనమైన పితృస్వామ్య అహంకారాన్ని పోషించుకోవాలనే ఉద్దేశంతో జరుగుతుంది. ఇది అందరి పురుషుల గురించీ లేదా అందరి మహిళల గురించీ కాదు.. కానీ నేను పురుషులు.. మహిళలు.. అందరికీ విన్నపం చేస్తున్నాను.. దయచేసి విస్తృతంగా ఆలోచించండి.. పాత తరాలు నేర్చుకున్నవి లేదా అలవాటుపడ్డ ఆలోచనలు మనం తప్పనిసరిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం లేదని' తెలిపింది. ఇప్పుడున్న సమాజంలో మనం మార్పును ఎంచుకోవచ్చు.. మన గౌరవాన్ని.. మన స్వేచ్ఛను కాపాడుకోవచ్చని తెలిపింది. ఒకరికొకరం శక్తినివ్వాలి.. మద్దతుగా నిలవాలి.. మన విలువ మన ఎంపికల నుంచే వస్తుంది.. మరే దానితో కాదని హితవు పలికింది. అంతేకాకుండా కొంతమంది మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.. మీ పని బాధ్యతతో చేయాలి.. ఈ విధమైన మహిమాపరచడం (గ్లోరిఫికేషన్) సమంజసం కాదని ట్వీట్‌లో రాసుకొచ్చింది.




# 15 ఏళ్లకే నటన.. ఇప్పుడు స్టార్‌డమ్.

పట్టుమని పాతికేళ్లు లేవు. అయితేనేం సొంత భాషలో హీరోయిన్‌గా స్టార్‌డమ్ సొంతం చేసుకుంది. ఆపై బాలీవుడ్‌లోనూ ఓ మూవీ చేసింది. ఇప్పుడు 'ఛాంపియన్' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఇంతకీ ఈ మలయాళ బ్యూటీ ఎవరు? ఈమె బ్యాక్ గ్రౌండ్ డీటైల్స్ ఏంటి? పైన చెప్పిందంతా కూడా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ గురించే. కేరళలోని కరివెల్లూరులో పుట్టిన ఈమెకు ఎలాంటి సినిమా బ్యాక్ గ్రౌండ్ లేదు. కానీ 15 ఏళ్ల వయసులో 'ఉదాహరణం సుజాత' అనే మూవీలో మంజు వారియర్ కూతురిగా నటించింది. 2019లో వచ్చిన 'తన్నీర్ మథన్ దినంగళ్' చిత్రం అనస్వరకు మరింత గుర్తింపు తీసుకొచ్చింది. ఇదే ఏడాది వచ్చిన 'అధ్యరాత్రి'లో ఈమె తల్లి, కూతురిగా ద్విపాత్రాభినయం చేసింది. ఈ రోల్స్ చేసేనాటికి ఈమె వయసు 17 ఏళ్లే కావడం విశేషం. 2022లో వచ్చిన 'సూపర్ శరణ్య' సినిమా అనస్వరకు చాలా పేరు తీసుకొచ్చింది. ఇందులోనే మమిత బైజు కూడా యాక్ట్ చేసింది. ఇదే ఏడాది తమిళంలోకి 'రాంగి'తో ఎంట్రీ ఇచ్చింది. కాకపోతే వర్కౌట్ కాలేదు. 2023లో 'యారియన్ 2'తో బాలీవుడ్‌కి కూడా పరిచయమైంది. ఇది కూడా కలిసి రాలేదు. దీంతో తమిళ, హిందీలో మరో చిత్రంలో నటించలేదు. కేవలం మలయాళానికి మాత్రమే పరిమితమైపోయింది. 2023లో వచ్చిన 'నెరు' సినిమాతో అనస్వర ఎంత మంచి నటి అనేది అందరికీ తెలిసింది. కళ్లు లేని అమ్మాయిగా, తనపై అత్యాచారం చేసివాడిని పట్టించే పాత్రలో అదరగొట్టేసింది. ఈ మూవీకిగానూ ఫిల్మ్ ఫేర్, సైమా అవార్డ్స్ ఈమెని వరించాయి. గతేడాది వచ్చిన 'గురువాయూర్ అంబలనడయిల్', ఈ ఏడాది ప్రారంభంలో వచ్చిన 'రేఖాచిత్రం' ఈమెలోని ప్రతిభని మరింత బయటపెట్టాయి. శ్రీకాంత్ కొడుకు హీరోగా చేసిన 'ఛాంపియన్?'తో అనస్వర.. తెలుగులోకి ఎంట్రీ ఇస్తోంది. కానీ అంతకంటే ముందే తెలుగు ప్రేక్షకులకు ఈమె పరిచయం. నెరు, రేఖాచిత్రం, సూపర్ శరణ్య తదితర చిత్రాల్ని ఓటీటీల్లో మనోళ్లు ఇప్పటికే చూశారు. వాళ్లందరికీ ఈ బ్యూటీ టాలెంట్ ఏంటనేది తెలుసు.

## 'దేవర 2'పై కొత్త ట్విస్ట్ మళ్లీ ట్రాక్‌లోకి ఎన్టీఆర్-కొరటాల సీక్వెల్?

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస భారీ సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయన లైనప్‌లో ఒకప్పుడు హాట్ టాపిక్‌గా మారిన అవైటెడ్ సీక్వెల్ 'దేవర 2' కూడా ఉండటం అభిమానుల్లో భారీ అంచనాలు రేపింది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' పార్ట్ 1 మంచి విజయం సాధించడంతో, రెండో భాగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూశారు. అయితే కొంతకాలంగా 'దేవర 2'పై స్పష్టత లేకపోవడం గందరగోళానికి దారి తీసింది. సీక్వెల్ ఉంటుందా? ఉండదా? అన్న సందేహాలు నెలకొన్నాయి. మధ్యలో కొన్ని రోజులు సీక్వెల్ లేదన్న టాక్ బలంగా వినిపించడంతో, అభిమానుల్లో నిరాశ కూడా వ్యక్తమైంది.ఆ తర్వాత దాదాపుగా ఈ ప్రాజెక్ట్ క్లోజ్ అయిందనే ప్రచారం జరిగింది. కానీ తాజా సమాచారం ప్రకారం 'దేవర 2' మళ్లీ ట్రాక్‌లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయన్న వార్తలు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్నాయి. కొరటాల శివ తాజాగా సిద్ధం చేసిన కొత్త వెర్షన్ ఎన్టీఆర్‌కు నచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. మారిన సమీకరణాలతో సీక్వెల్‌పై మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. ఈసారి కథ, స్క్రిప్ట్ పరంగా మరింత బలమైన అవుట్‌పుట్‌తో ముందుకు వెళ్లాలని దర్శకుడు కొరటాల భావిస్తున్నాడని, ఎన్టీఆర్ కూడా సంతృప్తిగా ఉన్నాడన్న రూమర్స్ అభిమానులను ఉత్సాహపరుస్తున్నాయి. దీంతో 'దేవర 2' ఆగమనం దాదాపు ఖాయమన్నట్టే అనే టాక్ ఇప్పుడు వినిపిస్తోంది. అయితే ఈ వార్తలపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. అందువల్ల 'దేవర 2'పై పూర్తి స్పష్టత రావాలంటే మేకర్స్ నుంచి అధికారిక అప్‌డేట్ వచ్చే వరకు వేచి చూడాల్సిందే. అప్పటివరకు ఈ సీక్వెల్ చుట్టూ ఆసక్తికరమైన చర్చ కొనసాగనుంది. ఇక ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.






# జైలర్ 2లో షారుఖ్ ఖాన్.. సీక్రెట్ లీక్ చేసిన మిథున్ చక్రవర్తి!

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'జైలర్ 2' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ఈ సినిమాలో అతిథి పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి హింట్ ఇచ్చారు. ఇటీవల ఒక బెంగాలీ ఇంటర్వ్యూలో పాల్గొన్న మిథున్ చక్రవర్తి, తన రాబోయే చిత్రాల గురించి మాట్లాడుతూ 'జైలర్ 2' ప్రస్తావన తెచ్చారు. ఈ సినిమాలో నటీనటుల పేర్లను చెబుతూ.. "మోహన్ లాల్, షారుఖ్ ఖాన్, రమ్యకృష్ణ, శివరాజ్ కుమార్" అని షారుఖ్ పేరును కూడా చేర్చారు. దీంతో 'జైలర్ 2'లో షారుఖ్ ఖాన్ నటిస్తున్నారనే విషయం దాదాపు ఖరారైందని అభిమానులు సంబరపడుతున్నారు. రజనీకాంత్, షారుఖ్ ఖాన్ కలిసి గతంలో 'రా వన్' సినిమాలో ఒక చిన్న సీన్ కోసం స్క్రీన్ పంచుకున్నారు. ఇప్పుడు ఒక పూర్తి స్థాయి స్పెషల్ రోల్‌లో వీరు కనిపిస్తే బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమాలో మిథున్ చక్రవర్తి ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో రజనీకాంత్, మిథున్ కలిసి కొన్ని సినిమాల్లో నటించారు, దాదాపు 30 ఏళ్ల తర్వాత వీరిద్దరూ మళ్ళీ కలిసి నటిస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

## 'వారణాసి'లో కీలక పాత్రలో ప్రకాష్ రాజ్ ఆసక్తికర కామెంట్స్ చేసిన విలక్షణ నటుడు



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'వారణాసి'పై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కనిపించనున్నాడు. దాదాపు రూ.1300 కోట్ల భారీ బడ్జెట్‌తో, హాలీవుడ్ స్థాయిలో ఈ సినిమాను రాజమౌళి తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలైన 'వారణాసి' కాన్సెప్ట్ వీడియోకు దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ విశేష స్పందన లభించింది. ఈ వీడియో ఇంటర్నేషనల్ ట్రెండింగ్‌లో నిలవడమే కాకుండా, హాలీవుడ్ మీడియా కూడా దీనిపై ప్రత్యేక కథనాలు ప్రచురించడంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమా గురించి నటుడు ప్రకాష్ రాజ్ చేసిన పోస్ట్ ఆసక్తికరంగా మారింది. 'వారణాసి' చిత్రంలో తాను కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఆయనే స్వయంగా వెల్లడించారు. సోషల్ మీడియాలో చేసిన పోస్ట్‌లో, "వారణాసి సినిమా కోసం ఒక అద్భుతమైన షెడ్యూల్‌ను పూర్తి చేశాము. ఈ పాత్ర నాలోని నటుడి దాహార్తిని తీరుస్తోంది. మహేష్ బాబు, పృథ్వీరాజ్, ప్రియాంక చోప్రా మీతో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. తదుపరి షెడ్యూల్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ప్రకాష్ రాజ్ పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,